నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
6 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



## మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దేవరపల్లి



చుండూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గం లోని చుండూరు మండలం తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా దేవరపల్లి అనిల్ కుమార్ ను నియ మించినట్లు పార్టీ కేంద్ర కార్యాల యం నుండి శుక్రవారం ఆదేశాలు అందాయి.చుండూరు మండల తెలుగు రైతు అధ్యక్షు లుగా గుమ్మడి శ్రీనివాసరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా సయ్యద్ బాషీద్ నియామకం జరిగింది. అదేవిధంగా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా అలపర్తి శ్రీనివాసరావు,కమిటీ సభ్యులుగా షేక్ జానీ,వలివేటి సీతామహాలక్ష్మి,దేవళ్ళ అం జయ్య,బంగారు బాబావలి, చెరుకూరి కోటయ్య, తెల్లగొర్రెల నాగమల్లేశ్వరరావు, దేవం˘కొండ యోహాను, బొ మ్మినేని శేషుబాబు, మాన్యం సురేష్ లు నియామకం అయినట్లు రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ ప్యోలి ట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు కార్యాల యం నుండి ఉత్తర్వులు అందినట్లు వారు తెలిపారు. నియా మకమైన వీరిని మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులుఅభినందించారు.

# ప్రతి మహిళ లక్షాధికారిణి కావాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహిళలను అందరిని లక్షాధి కారుల చేయవలసిన అవసరం ఉన్నదిని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్ కృష్ణ అన్నారు స్థానిక మం డల మహిళా సమాఖ్య కార్యాలయంలో వి.ఓ.ఏ ,సి.ఆర్.పి లకు మండలమహిళాసమాఖ్య ఆద్వర్య ములో సెర్ప్ వారి సౌజన్యముతో ఏర్పాటు చేసిన లఖుపతి దిది (లక్షాది కారి మహిళ ) శిక్షణా కార్యక్ర మం లో బాపట్ల జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమ ంత్రి ఎర్రకోట ప్రసంగంలో 2 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా చేస్తాము అని ప్రకటించారు అందు లో భాగంగా ప్రతికుటుంబం సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు పైన మిగులు ఆదాయం కల్పించాలి .ముందుగా గ్రామసంఘములో లక్ష రూ తక్కువ సంవత్సర ఆదాయము వున్న 2 సంవత్సరాలు అనుభవం వున్న వారిని ఆర్థికంగా వెనుకబడిన వారిని మానవాభివృద్ధి , సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారిని వై.ఎస్.ఆర్ క్రాంతి పదం నుండి దత్తత తీసుకొవాలన్నారు. ప్రధాన జీవనోపాధులైన వ్యవసా య వ్యవసాయేతర జీవనోపాదుల లబ్ధిదారుల భాగ స్వామ్యముతో గుర్తించి , వారికి తగిన శిక్షణలు ఇచ్చి జీవనోపాదులు మెరుగుపరుచుట తోపాటు అనుబంధ ఆదాయ వనరులను సమకూర్చుకొని , కేంద్ర రాష్ట్ర ప్రభత్వ పథకాలు ఐన వై.ఎస్.ఆర్ ఆసరా ,వై.ఎస్.ఆర్ చేయూత ,అమ్మవడి ,తోపాటు అధిక రుణసంస్థలైన బాంకు రుణాలు ,స్త్రీనిధి ,ఉన్నతి లాంటి రుణాలు మరియు పి .ఎమ్ .ఈ జి .పి 2 పి .ఎమ్ .ఎఫ్ .ఎమ్ .ఈ 3 బడుగు వికాసం ఫిష్ ఆంధ్రా లాంటి సబ్సిడీ పథకాలు వినియోగించుకొని ఆర్థిక స్వావలంబన సాధించి , ఉన్న జీవనోపాధిని మెరుగుపరచడం కొత్త జీవనోపాధిని గుర్తించడంమిశ్రమ జీవనోపాధికి ప్రోత్సహించడం, పారిశ్రామిక వ్యాపార ,.ఉత్పత్తి ,రంగా ల వైపు మరలించి కుటుంబ సభ్యులను అందరిని జీవనోపాధిలో పాల్గొనేటట్టు చూడడం లాంటి కార్యక్ర మాలద్వారా ప్రతి ,మహిళా లక్షలాది కారిని చేయ వలసిన భాద్యత వై.ఎస్.ఆర్ క్రాంతిపదం సిబ్బందిపై వున్నదని వివరించారు ఈ కార్యక్రమ లో సంయకర్తగా ఏ.పి .ఎమ్ ఎన్ శ్రీనివాసులు రెడ్డి మం డలాస మాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి జిల్లా సోషల్ సెక్యూరి టీ ఏ.పి .ఎమ్ రాజారావు జిల్లా శ్రీనిధి ఏ.జి.ఎం కె.నాగ బాబు శ్రీనిధి మేనేజర్ కామేశ్వరి సి.సి లు లక్ష్మి సోమేశ్వరి ,శివకోటేశ్వర రావు పూర్ణచంద్ర రావు ఆకొం టెంట్ లక్ష్మి వి.ఓ.ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి మహిళలచే సామూహిక కుంకుమార్చన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం రావూరిపేటలో కొలువైయున్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం గ్రామ మహిళలచే సామూహిక కుంకుమర్చన చేయడం జరిగింది. సుమారు వందమంది మహిళలు పాల్గొని శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీవారు మాట్లాడుతూ ధనుర్మాసం అంటే మహా విష్ణువుకు అత్యంత ప్రియమైన మాసమని అయన భార్య లక్ష్మికి కుంకుమర్చన చేయడం తో పాటు ఆదివారం సుదర్శన యాగం చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాదములతో పాటు అన్న వితరణ కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, గట్టా రమేష్, దోకుపర్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి అనుమాల శెట్టి వెంకట సురేష్, కార్యదర్శి సికాకొల్లి కృష్ణ మోహన్ రావు, కోశాధికారి దోగుపర్తి బాలకృష్ణ, కార్య నిర్వాహక సభ్యులు శ్రీ రాం గోవర్ధన్ రావు మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్యం, విద్యపై అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జెడ్పి హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యం, విద్యపై అవగాహన సదస్సు సేవా సంకల్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సంతనూతలపాడు బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమమునకు ఒంగోలు పట్టణ శ్రీరామ్ హాస్పిటల్ డాక్టర్ చాపల శాంత కుమారి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బాలికల విద్య గురించి, వారి శారీరక ఆరోగ్యమునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. సంతనూతలపాడు మండలం రెడ్ క్రాస్ చైర్మన్ శనగల వెంకటరమణ మాట్లాడుతూ రాబోవు 10వ తరగతి పరీక్షల్లో ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు బాగా వ్రాయాలని దాని కొరకు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసినారు.అనంతరం విద్యార్థులకు శారీరక ఆరోగ్యం కొరకు అవసరమగు కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకట రమణ, వైస్ చైర్మన్ ధనలక్ష్మి, ట్రెజరర్ శ్రీనివాసరావు, సెక్రెటరీ పాపారావు సభ్యులు చంద్రావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు హర్షణీయం నరేంద్ర వర్మ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మాట్లాడే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న సూక్తిని పాటిస్తూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు పేదలకు సహాయం చేయటం ఎంతో గొప్ప విషయం అని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కర్లపాలెం మండలం, ఎమ్ వి రాజుపాలెం గ్రామంలోని షాదీఖానా లో ఉప సర్పంచ్ అహ్మద్ పఠాన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రార ంభోత్సవ కార్యక్రమలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు మరింత గా ముందుకు వెళ్లి పేదలకు సహాయం చేయాలన్నారు.వేగేశన ఫౌండేషన్ తరపు న 5 సంవత్సరాలు పాటు ప్రతి నెల రూ . 2 వేలు ఇస్తానని అందిస్తామన్నారు.అబ్దుల్ కలాం ఫౌండేషన్ దాతలు ఇంకా ముందుకు వచ్చి మరింత మందికి సేవ చేయాలని అ న్నారు. అనంతరం 100 మంది పేదలకు దుప్పట్లను అబ్దు ల్ కలాం ఫౌండేషన్ సభ్యులతో కలసి ఆయన పంపిణి చేశారు.ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు వై భూపతిరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,షేక్ బాజి, దాస్, కాలేషా, గౌస్, హబీబ్ పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



కర్లపాలెం,మేజర్‌న్యూస్ పాడు పడిపోయిన ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు అనే పథకం ద్వారా ప్రక్షాళన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాగిత మోజెస్ తెలిపారు.గణపవరం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన ఉచిత ట్యాబ్ లు, జగనన్న విద్యా జ్యోతి పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కూడా గొప్పవారిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యూనిఫామ్ పుస్తకాలు బ్యాగులు అందజేయడంతో పాటు బైజుస్ అనే ఒక సంస్థ ద్వారా ట్యాబ్లను రూపొందించి వారికి అర్థమయ్యే విధంగా పాఠాలను వివరించడానికి సమూల మార్పులు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. గణపవరం పాఠశాలల్లో 63 లక్షలతో నాడు నేడు పథకాన్ని చేపట్టి ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్లు విద్యాజ్యోతి పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టి కొండలు, ఏడుకొండలు,భాస్కర్, ఆదినారాయణ, విజయ్ భాస్కర్, పీఈటి కోటేశ్వరమ్మ,బాపూజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడకు ఉరితాళ్ళు బిగించుకుని నిరసన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం భట్టిప్రోలు మండలంలోని మండల కార్యాలయాల వద్ద అంగన్వాడీలు ఉరి తాళ్లు బిగించుకొని నిరసన తెలియజేశారు.ఈ సందర్భం గా సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి సుధాకర్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,గత 25 రోజులుగా శాంతియుతంగా అంగన్వాడీలు ఉద్యమిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుం దని,తక్షణమే అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరిం చాలన్నారు.అంగన్వాడీలపై బెదిరింపు లను, నిర్బంధాన్ని ఎత్తివేయాలన్నారు.తక్షణమే అంగన్వాడీలతో చర్చలు జరిపి అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని,లేని సందర్భంలో అంగన్వాడీల ఉద్యమా న్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఇప్పటికైనా అంగన్వాడీలకి వేతనాలు పెంచి, గ్రాడ్యుటి అమలు చేయా లని మిగిలిన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బి రమాదేవి, గృహల క్ష్మి,సూర్య లక్ష్మి,భద్రకాళి, తదితరులు పాల్గొన్నారు.మరియు ప్రజా సంఘాల నాయకులు చేనేత కార్మిక సంఘం నాయ కులు మురుగుడు సత్యనారాయణ,కౌలు రైతు సంఘం నాయకులు గోళ్ళనాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులు కాపాడాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇజ్రాయిల్ అధ్యక్షులు ఆత్మ పరిశీ లన చేసుకుని మానవ హక్కులను కాపాడాలని రాష్ట్ర జనతా దళ్ అధ్యక్షుడు తాతా సాయిబాబు అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమెరికా వత్తాసుతో ఇజ్రాయిల్ దేశంపై దాడులు చేసి 20 వేల మందిని హత మార్చడం దారుణ మన్నారు. దక్షిణ గాజాని నేలమట్టం చేసి ఎడారిగా మార్చిందని అగ్రరాజ్యాలు రష్యా,భారత్ మానవ జాతిని కాపాడాలని అన్నారు.అమెరికా ఇతర మత దేశాలపై సోషలిస్టు దేశాలపై దాడులు జరిపించి మనుగడ నిలుపు కోవడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ రష్యాపై దాడి చేయడానికి ఆయుధాలు సరఫరా చేయడం పాలస్తీనా పై న్యాయమైన విధానాన్ని తప్పుదారి పట్టిందని,ఆదేశాన్ని నాశనం చేయడాన్ని సాయిబాబు తీవ్రం గా ఖండించారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలండర్ ను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, తాతా ఏడుకొండలు, కేసన్ రామకృష్ణ, నర్రా సుబ్బయ్య, యార్లగడ్డ శ్రీహరి, వాకా చిరంజీవి ఉయ్యూరు సూరి ప్రకాష్, లు ఆవిష్కరించారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



కంభం, మేజర్‌న్యూస్: మండలం జిల్లా పరిషత్ హైస్కూల్, జంగంగుంట్ల నందు విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబ్‌లు, ఇంగ్లీష్, మ్యాథ్స్ స్టడీ మెటీరియల్ పంపి ణీ శుక్రవారం పాఠశాల నందు 8వ తరగ తి విద్యార్థి, విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి ట్యాబ్‌లను అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కోటయ్య పాల్గొన్నారు. ఇదే సందర్భములో జంగంగుంట్ల నివాసి అమెరికాలో సాఫ్ట్ వేర్‌గా పనిచేస్తున్న నేమిలిదిన్నె. రంగారెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మొదటి, ద్వితీయ త్రుతీయ స్థాయిలో గెలుపొం దిన పొందిన విద్యార్థిని, విద్యార్థులకు రూ.10వేలు, రూ.7500లు, రూ.5వేలు నగదుగా ఇస్తానని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థుల అన్ని ఆసరాలకోసం తనవం తు సహాయం చేస్తానని తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న జనార్దన్ రెడ్డి మిత్రుడు చలమయ్య పాఠశాలలోని అందరు విద్యార్థిని, విద్యార్థులకు 60 రూపాయల విలువచేసే పుస్తకాలను అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు గని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందివచ్చిన అన్ని వసతులు విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుపై విద్యార్థుల్లో అవగాహన పెంచాలి

**'మార్గదర్శిని' కార్యక్రమాన్ని విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలి**
**ఉపాధ్యాయులు, లెక్చరర్స్‌కు శిక్షణలో జిల్లా దినేష్‌కుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాల్యం నుంచే భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకునేలా విద్యార్థులలో అవగాహన కల్పించడానికి జిల్లాలో అమలు చేస్తున్న 'మార్గదర్శిని' కార్యక్రమాన్ని మెల్బోర్న్ యూనివర్సిటీ సహకారంతో మరింత ముందుకు తీసుకువెళ్తామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ దిశగా తొలుత జిల్లాలో ఎంపిక చేసిన 20 పాఠశాలలు, ఆరు ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కాలేజీలలోని 82 మంది ఉపాధ్యాయులు, లెక్చరర్స్‌కు రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఒంగోలులోని రామచంద్ర మిషన్ ప్రాంగణంలో ప్రారంభమైంది. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా విభాగం 'కెరియర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు' పేరుతో మెల్బోర్న్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం చేస్తుందని చెప్పారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు కూడా రాబోయే ఉద్యోగ అవకాశాలు, అందుకు అందుబాటులో ఉన్న మార్గాలపై అవగాహన కల్పించేలా ఈ ఒప్పందాన్ని విస్తృత పరుచుకున్నట్లు తెలిపారు. అయితే స్కూల్ స్థాయిలోనే వివిధ లక్ష్యసాధన కోసం అందుబాటులో ఉన్న అవకాశాలపై 'మార్గదర్శిని' పేరుతో జిల్లా యంత్రాంగం గత ఏడాది నుంచి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన దృష్ట్యా తొలుత ప్రకాశం జిల్లా నుంచే 'కెరీర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు'ను కూడా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగానే ప్రస్తుత శిక్షణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తాము కలిసి పని చేస్తామన్నారు. ముందుగా ప్రకాశం జిల్లాకు రావటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఎంతో ముందు చూపుతో చేపట్టిన 'మార్గదర్శని' కార్యక్రమంపై ఆమె ప్రశంసలు కురిపించారు.

ఈ కార్యక్రమంలో డీఈవో సుబ్బారావు, మార్గదర్శిని జిల్లా నోడల్ అధికారి సామా సుబ్బారావు, ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, డి.ఐ.ఈ.ఓ శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏ.ఎం.ఓ.రమేష్, సైన్స్ అధికారి రమేష్, డైట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 7న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఈనెల 7న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు శ్రీహర్షిణీ జూనియర్ కళాశాల, ఏడుగుండ్లపాడులో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ సలహాదారులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.వి.పుల్లారావు, సి.హెచ్ జయప్రకాశ్‌లు తెలిపారు. శుక్రవారం ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయం (యల్.బి.జి భవన్)లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత నెలలో జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలలో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల విభాగాలలో మొదటి స్థానం సాధించిన పాఠశాలల విద్యార్థులు ఈ జిల్లా స్థాయి చెకుముకి సంబరాలకు హాజరుకానున్నారని వారు తెలిపారు.జిల్లా విద్యాశాఖాధికారి వి.యస్.సుబ్బారావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.గత 35 సంవత్సరాలుగా చిన్ననాటి నుండే విద్యార్థులకు మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించి వాటిని నిర్మూలించేందుకు, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు జే వి వి కృషి చేస్తోందన్నారు.శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జెవివి చేస్తున్న కృషిలో భాగంగా నిర్వహిస్తున్న ఈ చెకుముకి సైన్సు సంబరాలను జయప్రదం చేయాలని ప్రభుత్వ,ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జెవివి కార్యకర్తలను ఎ.వి పుల్లారావు, జయప్రకాష్ లు కోరారు. ఈ సమావేశంలో జె.వి.వి నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్.వి.రంగారెడ్డి, యన్.టి. వెంకటేష్, నగర ఉపాధ్యక్షులు డి. చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## ఆక్జీలియం స్కూల్లో సైన్సు ఎగ్జిబిషన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని శ్రీనివాస థియేటర్ రోడ్డులో ఆక్జీలియం హైస్కూల్లో శుక్రవారం సైన్స్, గణిత శాస్త్ర ఎగ్జిబీషన్ ప్రజలను ఎంతో ఆశక్తిని రేకెత్తించింది. ఎల్‌కేజీ నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల సైన్సు, గణిత శాస్త్రానికి సంబంధించిన ఆర్టికల్స్, మోడల్స్ తయారు చేసి వారి ప్రతిభను చాటుకున్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను, వారి సృజనాత్మకతను మెచ్చుకున్నారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు, సిస్టర్స్ లూసీ అప్పమ్మ, లూసియా రాణి, ట్రీసా, ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్యయత్నం

దర్శి మేజర్‌న్యూస్: పోలీసులు ను బెదిరించాలనే ఉద్దేశ్యం తో యువకుడు వంటి పై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించు కొని ఆత్మ హత్య యత్నం కు ప్రయత్నించిన సంఘటన దర్శిలో చోటు చేసుకుంది.దీని పై దర్శి డి. ఎస్.పి అశోక్ వర్ధన్ తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి. ఎస్. పి మాట్లాడుతూ షేక్ బాజీ అన్న నాగూర్ నవంబర్ 27వతేది సాయంత్రం తిమ్మాయ పాలెం పొలాల్లో కూర్చొని మధ్యం తాగుతుండగా ఆ పొలం గల్ల రైతులు అతని వద్ద కు వచ్చి అతని వివరాలు అడగగా సమాధానం చెప్పకుండా తన ద్విచక్ర వాహనం వదలి పారి పోయాడు. రైతులు జరిగిన విషయంను స్థానిక స్టేషన్లో తెలపగా మోటార్ సైకిల్ ను స్టేషన్ కు తీసుకు వచ్చారు. బండికి సంబందించిన పేపర్ లు తీసుకు వచ్చి బండి తీసుకెళ్లాలని ఎస్.ఐ కోరారు. గురువారం అర్ధరాత్రి 12గంటల సమయం లో ఫుల్ గా మధ్యం సేవించి వచ్చి తన అన్న బండి ఇవ్వాలని సెంట్రీ కానిస్టేబుల్ పి. కిరణ్ మహేష్ ను కోరాడు. స్టేషన్లో ఎవ్వరు లేరు రేపు ఉదయం వచ్చి బండి తీసుకెళ్లాలి చెప్పాడు. అతను వెళ్లి గడియార స్థంభం సెంటర్ వద్దకు వెళ్లి తన ద్వి చక్ర వాహనం లోని పెట్రోల్ తీసుకొని వంటి మీద పోసుకొని పోలీస్ స్టేషన్లో కి వెళ్లి తన చేతిలోఉన్న అగ్గి పెట్టె తో అంటించుకున్నాడు. వెంటనే అతని పోలీస్ వాహనం లో ప్రభుత్వ వైద్య శాలకు తీసుకెళ్లారని డాక్టర్ ప్రధమ చికిత్స నిర్వహించి ఒంగోలు రిమ్స్ తరలించారాని డి.ఎస్.పి తెలిపారు. పోలీస్ అవుట్ పోలీస్‌లకు పోలీసులు బెదిరించి తన అన్న వాహనని తీసుకెళ్లాలని ఈ విధముగా చేసినట్లు తెలియ పరిచగా మేజిస్ట్రేట్ అతని చెప్పిన విషయం రికార్డు చేసి, మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించినట్లు డి. ఎస్. పి తెలిపారు.

## మున్సిపల్ కార్మికులు బిక్షాటన




దర్శి మేజర్‌న్యూస్: నగర పంచాయతీ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు.మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసినా అనంతరం కార్మికులందరూ భిక్షాటనకు ప్రదర్శనగా పోయి వీధి వీధినా షాపు షాపు కు పోయిభిక్షాటన చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వేతనాలు సరిపోక అర్ధాకలితో జీవిస్తున్నామని అందువల్ల సమ్మె బాటపట్టినట్లు వారు తెలిపారు ఇన్ని పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకుపోయినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయిన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

బిక్షాటన కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఇత్తడి ఇర్మియ ఇత్తడి ప్రభాకర్ ఈ దావీదు ఏఐటియుసి నాయకులు కె హనుమంతరావు, ఆర్ కరుణానిధి, జే కోటేశ్వరరావు మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## 11వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

**'వంటా వార్పు'తో కార్మికులు నిరసన**



ఒంగోలు, మేజర్‌న్యూస్: 11వ రోజు సమ్మెలో భాగంగా ఒంగోలు నగరపాలక సంస్థలో మున్సిపల్ కార్మికుల వంట వార్పు కార్యక్రవమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులపరిష్కారం చేయకుండా పోటీ కార్మికుల పెట్టి సమ్మెను విచ్చిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయకుండా జగన్ ప్రభుత్వం సీట్లు సర్దుబాటు చేసుకోవటానికి జల్లెడ పడుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అంటువ్యాధులు ప్రబళితే ప్రజలు తిరగబడతారని ఆలోచన లేకుండా మొండిగా వ్యవహరిస్తుంది. తక్షణమే మీ ఆలోచనలు విరమించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకోకుండా రాబోయే ఎన్నికల్లో ప్రజలు కార్మికులు సరైన గుర్రం పాటలు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఒంగోలు నగరంలో మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలపాలని ఇంటింటికి కరపత్రం పంచి భిక్షాటన చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి హుస్సేన్, జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యు.కుమారి, రాగి రాములు, కే.మోహన్‌రావు, ఆర్.శ్రీనివాసరావు, కే.వెంకటేశ్వర్లు, ఏం.లక్ష్మీకాంతం, జి.నరసింహం, టీ.విజయమ్మ, కే.బాలకృష్ణ, ఎం.శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల దెబ్బ రుచి చూపిస్తాము

**సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు**




దర్శి మేజర్‌న్యూస్: అంగన్ వాడీ కార్యకర్తలు, అయాలు 25 రోజుల నుంచి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమ్మె చేస్తున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జిల్లా కలెక్టరు నుంచి కిందస్థాయి కార్యదర్శి వరకు అందరి చేత బెదిరింపులు చేయిస్తున్నారని, ఈ ఉడత ఉపూలకు బయపడేది లేదని అంగన్ వాడీల దెబ్బ జగన్మోహనరెడ్డి కి ఏమిటో రుచి చూపిస్తామని సిఐటీయు జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు అన్నారు. దరిశి ఐ. సి. డి. ఎస్. ఆఫీసు వద్ద అంగన్ వాడీ నాయకురాలు తిరపతమ్మ అధ్యక్షతన జరిగిన సమ్మె సభలో ఆయన ప్రసంగించారు. యూనియన్ నాయకులు అచ్చమంబ, స్వప్న, మేరి, నాగమణి, జ్యోతి, బాలమ్మ, రత్నకుమారి, విజయ, లక్ష్మీ, సుజాతా, వెంకటరమణ, విశ్వవాణి, ప్రశాంతి, మల్లేశ్వరి, మాధవి సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు , మోహనరావు , కె.వి పిచ్చయ్య, రంగారావు పాల్గొన్నారు.

## నేడు బి. జె. పి. జిల్లా అధ్యక్షులు దర్శి రాక

దర్శి మేజర్‌న్యూస్: జిల్లా బిజెపి అధ్యక్షులు పి. వి. శివారెడ్డి శనివారం దర్శి వస్తున్నారని దర్శి అసెంబ్లీ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు తెలిపారు. సంజవినీ ఇండస్ట్రీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని తెలిపారు. అనంతరం దొనకొండ మండలంలోని కొచ్చెర్ల కోట లో వికసిత భారత్ సంకల్ప యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని శ్రీనివాసులు కోరారు.

## త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం: యంపిపి



ముండ్లమూరు మేజర్‌న్యూస్: దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వర్గంలోని కొందరు వైసిపి నేతలు శుక్రవారం మారెళ్లలో సమావేశం అయ్యారు. యంపిపి సుంకర సునీత భర్త బ్రహ్మ రెడ్డి ఆధ్వర్యంలో ఒక తోటలో సమావేశం అయ్యారు. దర్శి వైసిపి టికెట్ ఇంకా ఎవ్వరికి అనేది తేలలేదని, టికెట్ ఎవ్వరికీ అనేది నిర్ధారణ అయిన తర్వాత తమ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించే యోచనలో ఉన్నట్లు నాయకులు తెలిపారు. అయితే ఎమెల్యే వర్గంలో కొందరు ఆ సమావేశానికి వెళ్ళలేదు.

# రా కదిలిరా సభకు కదం తొక్కిన టిడిపి నాయకులు

కురిచేడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరిలో శుక్రవారం ఏర్పాటు చేసిన రా కదిలి రా సభకు కురిచేడు టిడిపి పార్టీ తెలుగు తమ్ముళు కదం తొక్కారు. కురిచేడు మండలంలోని అన్ని గ్రామాల నుండి వాహనాలలో కార్యకర్తలు అభిమానులు నాయకులు భారీగా కనిగిరిలో జరిగే సభకు బయలు దేరారు. మునుపెన్నడు చూడని ఉత్సాహంతో చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలని ఆకాంక్షతో 2024 సంవత్సరం జరగబోయే సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడటంతో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం పట్టుదలతో దర్శి నియోజకవర్గంలో టిడిపి పార్టీ జెండా ఎగరవేయాలని ఉద్దేశం మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తలు స్పష్టంగా శుక్రవారం వారు భారీగా వెళ్తున్న



ర్యాలీలో కనిపించింది. జై చంద్రబాబు జై జై తెలుగుదేశం అంటూ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. రెండు వర్గాలుగా 35కి పైగా వాహనాలు కురిచేడు మండలం నుండి బయలుదేరాయి. అంటే మండలంలో టిడిపి నాయకులు ఎంత పట్టుదల ఉత్సాహం ఉన్నదో ఇట్లే అర్థం చేసుకోవచ్చు. వెళ్లిన తమ్ముళ్ళకి మార్గమధ్యలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ ఈ సందర్భంగా ఆవుల మంద పంచాయతీ టిడిపి సీనియర్ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో వైయస్సార్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని కక్ష సాధింపు పాలనతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు విసిగి వేచారని ఒక్కసారి చూడు అనే పదానికి మాయని మచ్చ తీసుకొచ్చిన వైఎస్ఆర్ పార్టీని తుది ముచ్చటానికి మొదటగా ప్రకాశం జిల్లా తెలుగు తమ్ముళ్లు నడుం బిగిస్తున్నారని దీనికి సాక్ష్యం సాయంత్రం రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కనిగిరిలో ఏర్పాటు చేసిన రా కదలి రా సభకు హాజరయ్యే ప్రజలను చూస్తే అర్థమవుతుంది. మాటలతో చెప్పడం కాకుండా స్పష్టంగా సభకు హాజరయ్యే ప్రజలను చూస్తే ప్రకాశం జిల్లా నుండి టిడిపి పార్టీ కైవాసం చేసుకునే నియోజకవర్గాలు, పార్లమెంటు స్థానాలు ప్రతి వ్యక్తి చెప్పగలడని దీనంతటికీ కారణం ఈ ఐదు సంవత్సరాల్లో అధికార పార్టీ వైయస్సార్సీపి చేసిన దుర్మార్గమైన పాలనేనని, ప్రకాశం జిల్లాలో ఏ నియోజకవర్గ కొడకా అభివృద్ధి జరగలేదని గెలిచిన ఎమ్మెల్యే అభ్యర్థు లందరూ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి నేర్పిన మంత్రం దాచుకోవటం - దోచుకోవటంలో చేతివాటం బాగా చూపారని అందుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కరించాలని గిద్దలూరు మండల రెవెన్యూ అధికారి సీతా రామయ్యని కలసి వినతి పత్రం అందచేయడం జరిగింది. జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్ పాల్గొనడం జరిగింది. జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనే యులు మాట్లాడుతూ గడచిన పది రోజులుగా, రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమానికి, కనీస పనితనానికి కనీస వేతనం యువ్వాలన్న నియమ నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ఈ రోజు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై, జిల్లా అధ్యక్షులు పీవీ శివా రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు అసెంబ్లీ బీజేపీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె వల్ల పట్టణంలో ఎక్కడ వేసిన చెత్తా చెదారం నిల్వలు వలన ప్రజలు ఆరోగ్య రీత్యా తీవ్ర ఇబ్బందుల కు గురి అయి అనారోగ్యానికి దారితీస్తుంది. అంతే కాకుండా కరోనా వేరియంట్ వ్యాపించే అవకాశం, విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉంది. ఈ సమస్యలను దృష్టి లో పెట్టుకొని వీలైనంత త్వరగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరుపున కోరడం జరిగింది.

## ఘనంగా గుత్తి నాగేశ్వర రావు 24వ వర్ధంతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అణుమల్లిపేట గుత్తి శ్రీనివాస బాబు నివాస పరిధిలో కీ.శే గుత్తి నాగేశ్వర రావు 24వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు వెంకట రత్నం సభ ప్రారంభకులుగా వ్యవహారించారు. సభాధ్యక్షులు డి.శివశంకరప్ప మాట్లాడుతూ పువ్వు పుట్టగానే పరిమలిస్తుందన్న చందంగా కీ.శే గుత్తి నాగేశ్వర రావు చిన్ననాటి నుండే పెద్దలను గౌరవించడంతో పాటు తండ్రి వద్ద వినయ విధేయతలతో గురు మంత్ర దీక్ష (శ్రీ చౌడేశ్వరి మంత్రోపదేశము)స్వీకరించి ప్రతిదినము ఆచరిస్తూ శ్రీ నాగనంద స్వాముల ఆశ్రమంనకు వెళుతూ బాలయోగిగా మారి ఆశ్రమాభివృద్ధికి కృషి చేశారన్నారు. విశిష్ఠ అతిథి డా.దంతం వెంకట సుబ్బారావు రామన్న పేట ఉప సర్పంచ్ మాట్లాడుతూ తండ్రి సుశిక్షణలో ఎస్ఎస్ఎల్సి పూర్తి చేసి మునసీఫ్ పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులైనారు. చివరిగా ఎస్ భవ్య మాట్లాడుతూ బీరక శివ ప్రసాద్ -కృష్ణ ప్రసాద్, బాపయ్య సోదరులు సాహిత్య కలాభిమానులైన గుత్తి నాగేశ్వర రావుకి చందన తాంబూలం అందించి కాస్మీర్ శాలువాతో బంగారు జరీ వస్త్రాలు సమర్పించిన ఘనంగా సన్మానించడం జరిగిందని కొనియాడారు. సభ ముగింపు కార్యక్రమంలో అయన కుమారుడైన గుత్తి శ్రీనివాస బాబు తుది పలుకులతో సభ ముగించారు. ఈ కార్యక్రమంలో ఎర్రా రాధ, ఎర్రా ప్రకాష్, గుత్తి మల్లికార్జున రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీవో కాపీలు దగ్ధం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రమైన మద్దిపాడులోని దీక్షా శిబిరం వద్ద అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమ్మెలో సిఐటియు నాయకులు బంక సుబ్బారావు, ఆదిలక్ష్మి, అంగన్వాడీలు ధనలక్ష్మి, జయప్రద, రజిని, లక్ష్మి, నిషా, మాధవి అధిక సంఖ్యలో అంగన్వాడీలు హాజరయ్యారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరిన నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఇది శుభసూచకం అని స్థానిక శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం పట్టణానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అనగాని సమక్షంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి వారిని పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని భావించిన ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపిలోకి వస్తున్నారని చెప్పారు. సమిష్టి గా పని చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం పని చెయ్యాలని కోరారు పార్టీలో చేరిన వారిలో రేపల్లె పట్టణం నుంచి ల్యాబ్ కిషోర్ షేక్ గౌస్ పీర్, 6వ వార్డు కు చెందిన కరీముల్లా, చావలి సాయి, చెన్ను బాలకృష్ణ, యూసీన్, అంకెం మర్రీకృష్ణ, కైతేపల్లి శ్రీనివాసరావు, అభినయ్, 2వ వార్డు కు చెందిన సంషీర్ బేగ్ వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాతాఏడుకొండలు, డొక్కు బుజ్జి, డొక్కు అయ్యా, మొబ్బిన్, నిజాంపట్నం జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒకసారి మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదని కౌన్సిలర్లు షేక్ అప్సానా జమీర్, షేక్ కరీముల్లా అన్నారు శుక్రవారం వార్డుల్లో నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పెన్షన్ తీసుకోవాలంటే నానా అవస్థలు పడాల్సి వచ్చేదని ప్రస్తుతం అలాంటిదేమీ లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నామని వారు తెలిపారు ఏ అవ్వతాత కూడా పెన్షన్ కోసం ఇబ్బంది పడకూడదని వాలంటరీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటికి వేకువజామునే పెన్షన్ అందిస్తున్నారని అన్నారు ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే పనులను చేపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రిని వైయస్సార్ పార్టీ అభ్యర్థిని రానున్న ఎన్నికలలో గెలిపించుకొని మరెన్నో సంక్షేమ పథకాలను అందుకోవాలని వారు కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్న ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22చట్టాన్ని రద్దుచేసి ప్రజలకు మేలు చేయాలని రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసిన వెంకట గోపాలరావు డిమాండ్ చేశారు.రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాలూకా ఎదురు అంబేద్కర్ బొమ్మ సాక్షిగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 9వ రోజుకు చేరాయి. రిలే నిరాహార దీక్షలో బుర్లే ఉదయ్ శంకర్ , కేసన జగదీష్ ఆళ్ళ సూరిబాబు , ఎడ్ల గోపిరాజు, దీపాల ప్రసాదు లు దీక్షలో కూర్చున్నారు. ప్రతి పౌరుడు కూడా న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలిపి చట్టాన్ని వ్యతిరేకించాలని ఆయన కోరారు. ప్రస్తుత అధికార ప్రభుత్వానికి న్యాయస్థానాలపై కూడా నమ్మకం లేదని, హిట్లర్ మాదిరిగా వారు ఆక్రమించుకున్న అక్రమాస్తులను కాపాడుకోవడానికే ఇటువంటి ప్రజా వ్యతిరేక చట్టాలను ప్రవేశ పెట్టారన్నారు . ఇదే విధమైన నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే ధర్నా కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తు ప్రజా రైతు చైతన్య యాత్రలు చేపడతామని హెచ్చరించారు.రేపల్లె బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు మాట్లాడుతూ ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని , ఇటువంటి ప్రజా వ్యతిరేక చీకటి చట్టాల వల్ల న్యాయస్థానాల మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకొని ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే బేషరతుగా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు రైతులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ,న్యాయవాద గుమస్తాలు, ప్రజలు పాల్గొన్నారు.

## పెంచిన పింఛన్లు పంపిణీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: జగనన్న పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేగినాటి ఓసురారెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు. గతంలో రూ. 2750లు వచ్చే పెన్షన్ కొత్త సంవత్సరం కానుకగా జగనన్న అవ్వ తాతలకు కోసం రూ.3వేలు పెంచడం జరిగింది. ఎంపీపీ ఓసురా రెడ్డి మాట్లాడుతూ ప్రతి బడుగు బలహీన వర్గాలకు జగనన్న ఎంతో అండగా ఉంటున్నాడని రాబోయే ఎన్నికల్లో మళ్లీ మనమందరం కలిసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన చేసిన ప్రతి మంచి పని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బల్లమూడి వెంకటరాజయ్య, ఎంపిటీసీ టీవీఎస్ శర్మ, వైసీపీ నాయకులు ఎంపీడీవో పార్వతి, వైఎస్ఆర్ సీపీ నాయకులు అధికారులు, గ్రామ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈశ్వరిదేవి ఆరాధన



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనందాశ్రమంలో వెలసి ఉన్న గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఈశ్వరి దేవి ఆరాధన మహొత్సవములు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయాన్నే సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, ఈశ్వరి దేవి అష్టోత్తర శతనామాలు, కుంకుమ పూజ మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తుల కు భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ప్రాథమిక చికిత్సపై పోలీసులకు శిక్షణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి రోడ్డు ప్రమాదాల ప్రాంతాల్లోని పోలీసులకు ప్రాథమిక చికిత్సపై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని గుంటూరు పోలీస్ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పాలరాజు చెప్పారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆ తర్వాత పాత్రికేయులతో మాట్లాడుతూ జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,రోడ్డు ప్రమాదాల జోన్లలో పోలీసులకు ప్రాథమిక వైద్య చికిత్సపై శిక్షణ ఇస్తామని తెలిపారు.కొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రమాద ఘటన స్థలాల వద్దకు108 సిబ్బంది కన్నా ముందుగానే పోలీసులు చేరుకుంటున్నారు. అలాంటి సందర్భాల్లో బాధితులకు వెంటనే సహాయం అందించేందుకు పోలీసులకు ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల సమయాల్లో ఎంతమందిపై బైండోవర్ కేసులు, అక్రమ మద్యంపై మాట్లాడారు. ఆయన వెంట సిఐ నఫీజ్ బాషా, ఎస్ఐ ఏ.బాజిరెడ్డి ఉన్నారు.

## పెన్షన్ పెంపు వృద్ధులకు చేయూత



కర్లపాలెం, మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు పెంచి వల్ల వృద్ధులు, వికలాం గులు ,వితంతువులకు ఆర్థిక చేయూత అందిం చారని కర్లపాలెం -2 ఎంపీటీసీ షేక్ అసిఫ్ అలీ అన్నారు.కర్లపాలెం పంచాయతి ఎంవి రాజుపాలెం కర్లపాలెం-2లో వికలాంగుల నూతన పింఛన్లు మంజూరు ,పెరిగిన మొత్తం 3000 రూపాయలను షేక్ కరిమున్ కు ఎంపీటీసీ షేక్ అసిఫ్ అలీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ ఆట్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు వేగవం తం చేయాలని మండల ప్రత్యేక అధి కారి డాక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. శుక్రవారంమండలంలోని స్థాని క మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం.హనుమం తరావు మాట్లాడుతూ జగనన్న కాలనీల లో గృహ నిర్మాణాలను లబ్ధిదారులు అందరు వేగవంతం చేయాలన్నారు. జగనన్న కాలని ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కార్యక్రమని,ఇచ్చిన టార్గెట్ల ప్రకారం లక్ష్యాన్ని నిర్దేశించుకుని పురోగ తి సాధించాలని అధికారులను ఆదేశిం చారు. ప్రతి ఒక్కరూ కాలనీలలో హౌసింగ్ లబ్ధిదారులకు కావాల్సిన రుణాలను బ్యాంకు ద్వారా నాలుగు రోజుల్లోనే ఇప్పించాలని ఏపిఎం ను ఆదేశించారు.పలు లేఅవుట్లలో సమస్య లపై సంబంధిత సిబ్బందితో చర్చిం చారు.ఎంపీడీవో మాట్లాడుతూ ఇంజనీరి ంగ్ అసిస్టెంట్లతో పాటు పంచాయతీ కార్యదర్శులు కూడా కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇతర మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్య త కార్యక్రమాలైన ఆడుదాం ఆంధ్ర,జ గనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులతో చర్చిం చారు. ఈ కార్యక్ర మంలో ఈవోపీఆర్డి టి.ఊహారాణి,ఏఈ పి.ఆర్ ఎస్.రామ చంద్రరావు ఏఈ ఆర్డ బ్ల్యూ ఎస్ శివ కృష్ణ,హౌసింగ్ ఏఈ రావూరి సౌమ్య, విద్యుత్ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించడానికి చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర శుక్రవారం మండలంలోని ఆనికాళ్ళపల్లె పంచాయితీలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను యంపిడిఓ రామచంద్రరావు పర్యవేక్షణలో డిజిటల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ పంపిణీ, అయుష్మాన్ భారత్ ఇతర కేంద్రప్రభుత్వ పథకాలను వివరించి డిజిటల్ వ్యాన్ ద్వారా రైతులకు డ్రోన్ పరికరం, ఇతర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం కింద మంజూరైన గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు గ్రామ సర్పంచ్ చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి అధికారులు భారత్ గ్యాస్ ప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ



కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు, ఇఓపిఆర్డి సుందరరామయ్య, సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, భారత్ గ్యాస్ ప్రతినిధి హరి, సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వికసిత భారత్ సంకల్పయాత్ర ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షుడు పివి శివారెడ్డి సూచనలు మేరకు శుక్రవారం చిన్న దోర్నాల, చిన్న గుడిపాడు, దోర్నాల మం డలం మండలం బిజెపి అధ్యక్షుడు ఎస్ వీరారెడ్డి పర్య వేక్షణలోకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఎనుము ల నాగేశ్వరావు మాట్లాడుతూ మన



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ 17 రకాల పథకాలను సభలో ప్రజలు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు ఉజ్వాల భవిష్యత్తు గ్యాస్ కనెక్షన్లు గ్రామస్తులకు ఉచితంగా అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికు లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్టేట్ కౌన్సిలర్ నెంబర్ బీ.మల్లారెడ్డి, శ్రీనివాసులు నియోజకవర్గ పీఎం విశ్వకర్మ అల్లూరు రెడ్డి లక్ష్మీ రెడ్డి, అల్లూరు రెడ్డి శ్రీను, గాలయ్య, బత్తుల చిన్న బాదుర్ల, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ సర్పంచులు, వాలంటీర్‌లు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రతి రైతు తమకున్న పశువులకు గాలికుంటు వ్యాది సోకకుండా తప్పకుండా టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం హనుమంతరావు తెలిపారు.మండల కేంద్రమైన భట్టిప్రోలులో శుక్రవారం పలువురు రైతులను కలిసి,వారి పశువులను పరిశీలించి గాలికుంటు వ్యాధి టేకాల నువేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాలికుంటు నివారణ టీకాలు జనవరి 2 వ తేదీ నుంచి ప్రారంభించి,జిల్లా వ్యాప్తంగా 4 నెలలు వయసు దాటిన ప్రతి దూడ కు మరియు పశువులకు వెయ్యటం జరుగుతుందన్నారు.ఈ క్రమంలో వాక్సినేషన్(టీకాలు)వేసే ముందు భట్టిప్రోలు గ్రామంలో ఏ డి డి ఎల్ గుంటూరు వారు పశువులు నుంచి ప్రీ సీరం శాంపిల్స్ సేకరించటం జరిగింది.ఈ కార్యక్రమం న కు బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖధికారి డాక్టర్.ఎం హనుమంతురావు విచ్చేసి కార్యక్రమం పర్యవేక్షించారు. అలాగే రేపల్లె సహాయ సంచాలకులు డాక్టర్.నరేంద్ర బాబు,ఏ డి డి ఎల్.ఏడి డాక్టర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. డాక్టర్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ వాక్సినేషన్ పూర్తి అయ్యిన తర్వాత పశువుల



నుంచి పోస్ట్ సీరం శాంపిల్స్ కూడా సేకరిస్తామని తెలియచేసారు. భట్టిప్రోలు పశువైద్యాధికారి డాక్టర్.లక్ష్మీరంజిత మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి పట్ల రైతులు చాలా అప్రమత్తం గా ఉండాలని గాలికుంటు వచ్చిన పశువులు లో పాల దిగుబడి గణనీయంగా తగ్గిపో తుందన్నారు.రైతులు ఆర్థికంగా నష్టం కలుగుతుందన్నారు.కావున రైతులు వాక్సినేషన్ తర్వాత పాలు తగ్గుతాయని అపోహలు వీడి అందరూ పశుపోషకు లు గాలి కుంటూ నివారణ టీకాలను రైతులు పశువులకు వేయించుకోవాలని తెలియచేసారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన అంగన్వాడీలు

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు లో శుక్రవారం అంగన్వాడీలు 25 వ రోజు సమ్మె సందర్భంగా వేమూరు సచివాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియ జేసారు. సీఐటీయూ భట్టిప్రోలు మండల కార్యదర్శి జి.సుధాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష మందికి పైగా అంగన్వాడీలు 25 రోజులు గా కనీస వేతనాలు,గ్రాట్యూటీ కోసం సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వం కు చీమకుట్టి నట్టు లేదని,కనీస స్పందన లేక పోవటం సిగ్గు చేటన్నారు.అంగన్వాడీలు ఇప్పటి శాంతి యుతంగా ఆందోళన చేసారని ఈ రోజు నుండి రాష్ట్ర, కేంద్రం లో 24 గంటలు నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయని రేపటి నుండి జిల్లా కేంద్రాలలో దీక్షలు ప్రారంభమావుతాయని తెలిపారు. అంగన్వాడీ అమ్మలకు కష్టం వస్తే,పట్టించు కొని కొడుకు జగన్ మోహన్ రెడ్డి మాత్రమే నన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి నిత్యావసర



సరకుల రేట్లు అనేక రెట్లు పెరిగన నేపథ్యంలో వారి కోర్కెలు అత్యంత న్యాయ మైనవన్నారు. బెదిరింపులు,కక్ష సాధింపు లు మాని,చర్చలు జరిపి వారి సమస్య లు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అంగ న్వాడీ లు సాధారణంగా పట్టు పట్టరనీ,పట్టు బట్టార ంటే సాధించే వరకు వదలరని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి వేతనాలు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు.ఎం.బసవమ్మ పద్మావతి, అన్నపూర్ణ రెబ్బమ్మ,సరోజినీతదితరులు పాల్గొన్నారు.











## వార్తలు అందించటంలో ప్రధాన భూమిక పోషిస్తోన్న ఎన్‌డిపి సూర్య

నగరం, మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2024వ సంవత్సరం నూతన క్యాలెండర్‌ను పలువురు అధికారులు ఆవిష్కరించారు. ఈ ప్రాంతంలో సూర్య దినపత్రికలో ఎప్పటి వార్తలు అప్పుడు అందించటంలో ప్రధాన భూమిక పోషిస్తోందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో మండల తహశీల్దారు ఎం. ప్రమీల, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి. రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు, ఎస్ఇబి సబ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, స్థానిక ఎస్‌విఆర్‌ఎం కళాశాల వైస్ ప్రిన్సిపల్ నారాయణ, రిపోర్టర్లు కెజె విల్సన్‌బాబు, జి. సాల్మన్‌రాజు, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో రాణించిన శ్రీసరస్వతి విద్యార్థులు



తాళ్లురు, మేజర్‌న్యూస్: రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగిన ఆంధ్రారం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీం సీనియర్స్, జూనియర్స్ విభాగంలో విజేతలుగా నిలిచింది. సీనియర్స్ విభాగంలో ఆంధ్ర టీం తరపున శ్రీ సరస్వతి హైస్కూల్ విద్యార్థులు వినోద్, దేవేంద్ర వినయ్, రాజేష్, నరసింహనాయుడు, అనిల్, సుధాకర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. జూనియర్స్ విభాగంలో ఆంధ్ర టీం తరపున మహేంద్ర, వివేక్, వెంకటరెడ్డి, భరత్ కుమార్, ప్రభాస్, కార్తీక్, సురేంద్ర, చందు విజేతలుగా నిలవడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో రాణించడం పట్ల శ్రీ సరస్వతి విద్యా సంస్థల చైర్మన్ ఏ.వి.రమణారెడ్డి, డైరెక్టర్ గణేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీరామ మూర్తి విద్యార్థులను అభినందించడం జరిగింది.

## భారీ ఏర్పాట్లతో సిద్ధమైన ఎడ్ల బల ప్రదర్శన ప్రాంగణం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అధ్యర్యంలో జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన ను ఏర్పాటు చేశారు. శనివారం నుండి ప్రారంభం కానున్న సంక్రాంతి సంబరాలల్లో రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు, రైతన్నలు, జనసేన - తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొని జయప్రదం చేయాలని గరికపాటి వెంకట్ కోరారు.

## గెలుపు ఓటములు ను సమానంగా తీసుకోవాలి. జిల్లా పరిషత్ చైర్ పర్సన్



దర్శి,మేజర్‌న్యూస్: క్రీడాకారులు గెలుపు ఓటములు ను క్రీడా స్ఫూర్తి తో తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దర్శి లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కబడ్డీ అనేది గ్రామీణ క్రీడా అని సంక్రాంతి సందర్భంగా కబడ్డీ, ఎడ్ల బల ప్రదర్శనలు ఎక్కువ గా జరుగుతుందే వని అన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి పోటీ లను ప్రారంభించారు. పోటీలను ఏర్పాటు చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ స్టీవెన్, శీలం శ్రీనివాస రెడ్డిని ఆమె అభినందించారు.అనంతరం క్రీడాకారులను చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పరిచయం చేసుకున్నారు.



# ఉభయ దేవాలయాలను దర్శించుకున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే పురాతన పుణ్యక్షేత్రాలైనశ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవార్లను మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఉభయ దేవాలయాల్లోని సోమి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను దేవస్థానం ఉభయ దేవాలయాల్లోని వేద పండితులు విశ్వ నారాయణ శర్మ ప్రసాద్ శర్మలు దేవస్థానం కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డిలు ఆలయ మర్యాదలతో సాదరంగా ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఉభయ దేవాలయాల్లో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకున్నారు.





సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి చెన్నకేశవరెడ్డి సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను ఆలయ సాంప్రదాయాలతో శేష వస్త్రాలను అందజేసి సత్కరించారు. వీరి వెంట స్థానిక మండల రెవెన్యూ తహసిల్దార్ కిరణ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరి ఉన్నారు. స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# కదిరి బాబురావు కళాశాల విద్యార్థుల స్వచ్ఛభారత్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల అధ్వర్యంలో జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా రెండవరోజు శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థుల ర్యాలీని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలల డీన్స్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కార్యాచరణలో భాగంగా జాతీయ సేవాపథకం కింద వారం రోజుల పాటు దత్తత తీసుకున్న గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారని అందులో భాగంగా రెండవరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద గ్రామాలను పరిశుభ్రం చేస్తారని గ్రామస్థులు విద్యార్థులకు సహకరించి సేవా కార్యక్రమాలు సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. అనంతరం కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలో అడ్వైజర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జనార్ధన్ అధ్వర్యంలో విద్యార్థులు గ్రామాలలో రహదారులను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



## నేడు జడ్పీటిసి క్యాంపు కార్యాలయం ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో నూతనంగా నిర్మించిన జడ్పీటిసి క్యాం పు కార్యాలయాన్ని శనివారం మధ్యా హ్నం కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూ దన్ యాదవ్ ప్రారంభిస్తారని జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ ఒకప్రకట నలో తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆధునికంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రత్యే కంగా మంజూరు చేసిన నిధులతో క్యాంపు కార్యాలయం ప్రజలకు అందుబా టులో ఉండేవిధంగా నిర్మించినట్లు ప్రారంభ కార్యక్రమానికి మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని జడ్పీటిసి శ్రీనివాసులు యాదవ్ కోరారు.

## పూలమాలలు వేసి ఘన నివాళులు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు దాసం హనుమంతరావు తల్లి పార్ధివ దేహానికి చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూర్ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమంచితో పాటు మార్టూరు మండల నాయకులు, పర్చూరు నియోజకవర్గం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మన రాజ్యాధికారాన్ని మనమే ఏర్పాటు చేసుకుందాం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 10వ తేదీ అనంతపురంలో జరుగు భారత చైతన్య యువ జన పార్టీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రాజ్యాధికారం కోసం రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పడిన బీ.సీ.వై పార్టీ జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటా యిస్తుందని ఆయన తెలిపారు. అగ్రకుల పార్టీలను నమ్ముకొని 76 ఏళ్లుగా మోసపోయిన బహుజనులు చైతన్యవంతులై త్వరలో రాబోయే ఎన్నికల్లో బీసీవై పార్టీని ఆదరించాలన్నారు. నేటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రజలను రానున్న ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా వాడుకొనుటకు ప్రయత్నం చేస్తుందని ఆ మాయలో పడకుండా స్వతంత్రంగా ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ముఖ్యంగా బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయ కుండా దారుణంగా మోసం చేశారని, ఎస్టీ కార్పొరేషన్ నిధులను ఉచిత పథకాల కొరకు నిధులు వాడుకొని కార్పొరేషన్‌లో చిల్లిగవ్వ లేకుండా చేశారన్నారు. మన ఓటు మనమే వేసుకుందాం మన రాజ్యాధికారాన్ని మనమే ఏర్పాటు చేసుకుందాం అని బహుజన ప్రజలకు శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

# ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అయినకుంట పోతన గూడెం, నల్లగుంట్ల గూడెం, దోర్నాల పంచాయతీలోని దోర్నాల ఎస్టీ కాలనీ సుందరయ్య కాలనీ పలుకుమడుగు బైన స్వామి గూడెం, గడ్డవాని పల్లి పంచాయతీ పరిధిలోని కొత్తూరు బలిజపల్లి గ్రామాలలో జెన్ పిఎం జన్మన్ అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో అందరికీ పక్కా ఇల్లులు ఉచిత రేషను ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ప్రధానమంత్రి మాత వందన యోజన ద్వారా ప్రధానమంత్రి పోషణ యోజన ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కార్యక్రమాలపై చెంచులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో వినయ్ కుమార్, సాంకేతిక సహాయకులు షేక్ లాల్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు మోహన్ రావు, రామకోటమ్మ, రంగయ్య, వెలుగు కోఆర్డినేటర్ మోహన్ రావు, చెంచు ప్రజలు పాల్గొనడం జరిగినది.




# తడాఖా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తాం: అంగన్వాడీ కార్యకర్తలు

కంభం, మేజర్‌న్యూస్: మండలంలో అంగన్వాడిల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అంగన్వాడి 25 రోజు నిరాహా రదీక్షలు అంగన్వాడి తడాఖా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తా మని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సవాల్ విసిరారు. అంగన్వాడి సమస్యలు తీర్చాలని గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కొద్దిగా కనికరము లేకుండా పోయిన దని త్వరలోనే బుద్ధి చెప్తామని అంగన్వాడీ కార్యకర్తల పిలుపునిచ్చారు ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు తగ్గేదేలే అని అంగన్వాడి కార్యకర్తలు ఆగ్రహం చెందుతున్నారు మే ము వేసిన ఓట్లతోనే జగన్ సీఎం అయ్యారని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు మాట్లాడ్డం తెలియదని అలాంటి వ్యక్తిని విద్యాశాఖ మంత్రి చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిగ్గుచేటు అని హేళన చేశారు. ప్రభుత్వం ఉందా లేక నిద్ర వ్యవస్థలో ఉందా మేము ఎన్ని రోజులైనా పోరాటం చేస్తాం మా కోరికలు నెరవేర్చుకుంటాం అని అంగన్వాడీ కార్యకర్తలు ముక్తకం ఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ ఇబ్రహీం సిపిఎం జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, షేక్ అన్వర్ బాషా, సిఐటియు అధ్యక్షురాలు సరళ ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, శ్రీదేవి, ఆదిలక్ష్మి, శారద, సుబ్బమ్మ, మాధవి, తిరుపతమ్మ, మూడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చంద్రబాబు సభకు భారీగా బయలుదేరిన తెలుగుతమ్ముళ్లు

- జెండా ఊపి భారీ కాన్వాయిని ప్రారంభించిన గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమర శంఖారావంలో భాగంగా కనిగిరి



పట్టణంలో టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగ సభకు గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గం నుండి వందలాది వాహనాల్లో సుమారు 10 వేల మంది కార్యకర్తలు భారీ కాన్వాయితో బయలుదేరారు. కనిగిరి బయలుదేరిన బయలుదేరిన తెలుగుదేశం కార్యకర్తలకు ఒంగోలు రోడ్డులోని సలకళవీడు వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం అశోక్ రెడ్డి, జెండా ఊపి కాన్వాయిని ప్రారంభించారు. వేలాదిమంది కార్యకర్తలతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు బిజెపి మద్దతు

మార్కాపురం, మేజర్‌న్యూస్: తమ సమస్యలను ప్రభుత్వము పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు భారతీయ జనతా పార్టీ మార్కాపురం నాయకులు మద్దతు తెలపడం



జరిగినది. ఈ సందర్భంగా మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని సమాన పనికి సమాన వేతనం ఇస్తానని కాంట్రాక్టు ఉద్యోగస్తులందరిని పర్మినెంట్ చేస్తానని మాట తప్పను, మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి వారి న్యాయమైన కోరికలను నెరవేర్చకుండా వారిని బజారున పడవేయడం దారుణం అన్నారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకటరమణ, అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, జి.నాగరాజు, డి మహబూబ్ బాషా, ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి, కటకం రంగారావు, మద్దెల లక్ష్మీదేవి, మిరియాల వాసవి ప్రియ, నాసరయ్య, కామేశ్వరరావు, డి.కేశవ తదితరులు ఉద్యమానికి మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

## హామీలను సీఎం జగన్ నెరవేర్చారు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పింఛన్‌దారులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చారని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి గుర్తు చేశారు. స్థానిక ఎన్ ఆర్ అండ్ పీఎం ఓపీటీలో శుక్రవారం నూతనంగా మంజూరైన పింఛన్ నగదును లబ్దిదారులకు కరణం బలరాం



అందజేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ మండలంలో 11714మందికి అక్షరాల 34లక్షల 36వేల 316 రూపాయిల నగదు ప్రతి నేరుగా లబ్ధిదారుల చేతికి అందుతున్నాయని గుర్తు చేశారు. అన్ని వర్గాలలో ఆర్థికంగా బలహీన పడిన వారికి ఆర్థిక చేయూత అందజేస్తున్న సీఎం జగన్మోహనరెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బొనిగల జైసన్ బాబు, బండారు శివపార్వతి, బోయిన కేశవులు, నల్లబోతుల రాజ్ కుమార్, బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్రా శ్రీనివాసరావు, బుర్ల మురళీకృష్ణ, చిన్ని లీలాధర్, పృథ్వి ధనంజయ్, ఎరిపిల్లి రమణ, గోలి నాగరాజు, దివి జయరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, పర్వతనేని శ్రీనివాసరావు, శీలం వెంక టేశ్వరమ్మ, పిట్టు పోలయ్య, మచ్చా సువార్త, అక్కల శ్రీనివాసరెడ్డి, దుడ్డు మార్క్, బక్కా అద్దంకి రెడ్డి, బక్కా శ్రీనివాస్‌రెడ్డి, బుర్ల చిన్న వెంకటేశ్వర్లు, షేక్ ఆజాద్, షేక్ మస్తాన్, షేక్ ఖాధర్, మాచర్ల ఆంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు, వాలంటరీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు అండగా జనసేన

మార్కాపురం, మేజర్‌న్యూస్: గత 24 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు వారి యొక్క న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని నిరసన తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణం నందు సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ తక్షణమే వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి వాగ్దానాలు చేసి ప్రభుత్వం ఏర్పడంగానే పక్క రాష్ట్రాల కన్నా జీతాలు ఎక్కువగా పెంచుతానని అన్ని విధాలుగా ఆదుకుంటానని మాట ఇచ్చి జగన్ మోహన్ రెడ్డి మాట తప్పినారు. జనసేన పార్టీ తరపున వైసిపి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అంగన్వాడి కార్యకర్తల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించి వారికి



ఉద్యోగ భద్రత కల్పించాలని కోరినారు. అదేవిధంగా అంగన్వాడి కార్యకర్తలు రిటైర్డ్ అయిన తర్వాత వారికి సాధారణ వ్యక్తులకు అందే సంక్షేమ పథకాలు పూర్తిగా వారికి అందేలా చూడాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలనాగయ్య, జనసేన పార్టీ నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి(సోను), షేక్ కాశిం, షేక్ హుస్సేన్, డి.కాశిం, ఆర్.సునీల్ పాల్గొన్నారు.

## లాజిక్‌లో గ్రూపు-2 ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎపిపియస్‌సి వివిధ విభాగాల్లో 900లకు పైగా గ్రూపు-2 ఉద్యోగాలకు నగరంలోని లాజిక్ అకాడమి నందు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అకాడమి డైరెక్టర్ పాలపర్తి విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధిస్టులు, జైనులు, పార్శి) ఉచిత శిక్షణను వినియోగించుకోవాలన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాను 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ప్రొవిజనల్ మార్కుల జాబితాలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ప్రిలిమినరీ ఆన్‌లైన్ అప్లికేషన్ పత్రం, బ్యాంక్ పాస్‌బుక్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈనెల 10వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7207012758లను సంప్రదించాలన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ విజేతలకు రోటరీ అభినందనలు

మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పేర్నమిట్ట జడ్.పి.హెచ్.ఎస్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రం నుండి బాల బాలికలు 17 జిల్లాలనుండి పాల్గొనగా బాలుర విభాగంలో బాపట్ల



జిల్లా విజయనగరం జిల్లాపై 2-0 తేడాతో విజయం సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మార్టూరులోని ఎఫర్ట్ ఆఫీస్ నందు జరిగిన కార్యక్రమములో రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ముందు ముందు మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు రోటరీ క్లబ్ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని అధ్యక్షులు సాంబశివరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు కొర్రపాటి కాజారావు, మాదాల సాంబశివరావు పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలలో జట్టు విజయం సాధించడానికి కృషి చేసిన జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి సురేంద్రకి షూటింగ్ బాల్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పావని భానుచంద్ర మూర్తి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి చేతుల మీదుగా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద శుక్రవారం మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కరణం బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ మెప్మా సిబ్బందిచే తయారు చేయబడిన ఉత్పత్తులు ఎంతో నాణ్యత కల్గి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోంద్రు బాబ్జి, బొనిగల జైసన్‌బాబు, కట్టా రాము, మెప్మా సీఎంఎం సుబ్రమణ్యం, సీఓలు, ఆర్‌పిలున్నారు.



## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11వ బ్లాక్ ఎస్సీ, బీసీ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నూతన ట్యాబ్‌లను 11వ బ్లాక్ ఇంచార్జీ ఉత్తమ్ కుమార్



చేతుల మీదుగా పంపిణి చేయటం జరిగింది. ఈ ట్యాబ్స్‌లలో 6 యాప్స్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, బైజూస్, వై- ఫై స్కానర్, డుయోలింగో, స్విఫ్ట్ చాట్, ఏపీ ఈ పాఠశాల, వై-ఫై మేనేజర్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం జరిగిందని, ఈ టాబ్స్‌లలో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయురాలు తోటహేమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఏలీయా, మండ్ల రామంజనేయులు, అల్లురయ్య, నాయక్, అనంతలక్ష్మి, జ్యోతి, సునీత, సుభాషిణి, ప్రదీప్ పాల్గొన్నారు.

## అమూల్ పాల కేంద్రాలను బలోపేతం చేయాలి

- జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ



మార్టూరు, మేజర్‌న్యూస్: అమూల్ పాల కేంద్రాలను బలోపేతం చేయాలనీ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ కృష్ణ అన్నారు. శుక్రవారం జగనన్న పాలవెల్లువా ఫస్ట్ ఫేస్ మండలాలలో ఏపీఎంసీ మరియు కమ్యూనిటీ కోఆర్డినేటర్స్‌తో మార్టూరు మండల సమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అద్దంకి,బల్లికురవ పంగులూరు, కొరిశపాడు, మార్టూరు మండలాలకు సంబంధించిన సిబ్బందితో అమూల్ పాల కేంద్రాలు బలోపేతం చేయాలని అదే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు గేదెల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయించాలని అన్నారు. జనవరి నెలాఖరులోపు గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీ లక్ష్మణ చారి, ఫణి, రాజారత్నం పాల్గొన్నారు.

## రాంబాబుకు కరణం బలరాం నివాళి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి వెలగం రాంబాబుకు ఘన నివాళి అర్పించారు. స్థానిక బెస్తపాలెంలోని రాంబాబు నివాస గృహానికి కరణం బలరాం హాజరై రాంబాబు పార్థీవ దేహానికి



పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ వెలగం రాంబాబు పట్టణంలో ప్రముఖ మెస్ అయిన రాంబాబు మెస్‌లో వంట మాస్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. అనంతరం కరణం బలరాం రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి, రాంబాబు ఏ విధంగా మరణించాలరన్న విషయం అడిగి తెలుసుకుని, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బిసి చైతన్య మహాసభ విజయవంతం చేద్దాం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబీసీ నాయకుడు భారతీయ జనతా పార్టీ విశాఖపట్నంలో పెద్ద ఎత్తున ఓ బిసి సామాజిక చైతన్య సభను ఈ నెల 7న ఏఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నది. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఓబీసీ నాయకులు కుల నాయకులు పాల్గొంటున్నారు. బిజెపి ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు ముఖ్య అతిథులుగా ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రులు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అలాగే రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు. బీసీలకు జీరో బడ్జెట్ నిధులతో పాలన చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా నాయకులు,గుమ్మ రాముడు యాదవ్, దూదేకుల బాదుల్లా, కంచర్ల ప్రవీణ్ కుమార్ గౌడ్, నున్న వీర చక్రం, చింతా బ్రహ్మం, రాచర్ల కాసులు, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యదర్శి, పిడతల వెంకట రమేష్ కుమార్ రెడ్డి , మట్టిమల్ల పుల్లయ్య, కాకనూరు తిరుపాల రెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, సాయి చరణ్, మారుతీ ప్రసాద్ పాల్గొనడం జరిగింది.



## ఆమంచిచే నూతన పింఛన్ పంపిణీ

పర్చూరు, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆమంచి కృష్ణ మోహన్ చేతుల మీదుగా నూతనంగా లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్‌లు పంపిణీ చేశారు. స్థానిక యూపీ స్కూల్‌లో శుక్రవారం ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ అధ్యక్షతన నిర్వహించిన నూతన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమంచి కృష్ణమోహన్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణ మోహన్ మాట్లాడుతూ పేదలకు ఆర్థిక చేయూతనందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి పింఛన్ పథకం రూపొందించారని గుర్తు చేశారు. పేదలకు అండగా ఉండే వైయస్ జగన్మోహనరెడ్డి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొంది తిరిగి పాలన చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి షేక్ గౌస్ మొహిద్దీన్, సర్పంచ్ మల్లా అంజమ్మ, నూతలపాడు సర్పంచ్ కాకర్లమూడి చిన్నయ్య, గన్నవరపు సుబ్బులు, షేక్ కాలేషావలి, తదితన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి జరుగుతున్న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ శిబిరాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నోటీస్ ఇచ్చిన తరువాత మూడు దఫాలు చర్చలకు పిలిపించి సంఘాలు పెట్టిన ప్రతిపాదనలను తిరస్కరించి ప్రభుత్వం కార్మికులకు సానుకూలంగా



లేకుండా సమ్మె విరమించాలని లేనిపక్షంలో కార్మికులపై తగు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించాయని ఆయన అన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలనైనా అమలు చేయాలని ఈనెల కోరినప్పటికీ వాటిని దాటవేసే వైఖరి తప్ప పరిష్కరించే మార్గం చూపడం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటిదాస్ మాట్లాడుతూ కార్మికులకు కల్పించాల్సినటువంటి పని భద్రత, కనీస వేతన చట్టం, వారికి రావలసినటువంటి హక్కులు వాటి కోసమే తప్ప సమ్మె చేస్తుంది గొంతెమ్మ కోరికలు కోరటం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాను రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మహేంద్ర, రమేష్, దార్ల శేషమ్మ ,ఎద్దు కొండమ్మ, ప్రభాకర్, ప్రవీణ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం: మహీధర్‌రెడ్డి

గుడ్లూరు,మేజర్‌న్యూస్: గుడ్లూరు మండల పరిషత్ స్కూల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన సామాజిక పెన్షన్ 3000 పెంచిన కార్యక్రమంలో వచ్చిన కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలోఎక్కువ పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని అన్నారు. ప్రజల మద్దతుతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 3 వేల రూపాయలు పెంచారన్నారు. చంద్రబాబు పాలనలో గత ఐదేళ్లలో ఇచ్చింది రూ.58 వేలే అన్నారు. చంద్రబాబు హయాంలో కొత్తగా పింఛన్ మంజూరు కావాలంటే నరకమే అని తెలిపారు. మన ప్రభుత్వంలో ఇప్పటి వరకూ 28.35 లక్షల కొత్త పింఛన్లు ఇచ్చాము అన్న మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు 66 లక్షల మందికి పింఛన్లు జగనన్న ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. 2019న అధికారం చేపట్టిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికే ప్రతి క్షణం తపించారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రపంచం మొత్తం అల్లాడిపోయిన మన జగనన్న ప్రభుత్వంలో అందరికీ ఒకటో తారీకు వాళ్ల ఇంటి తలుపు తట్టి మరీ పెన్షన్ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికు దక్కుతుంది అని అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు రూ.10వేల పింఛన్, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.5 వేలు, రూ.10 వేలు పింఛన్ ఇస్తున్నారు.



వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా కూడా ఒక రకంగా పింఛన్ లాంటిదే. ఆపరేషన్ జరిగి రెండు నెలలు, మూడు నెలలు విశ్రాంతి తీసుకున్నా .. డాక్టర్ల సూచన మేరకు రోజుకు రూ.250 చొప్పున జగనన్న ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ , ఎంపీడీవో , తహసిల్దార్, గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్, గుడ్లూరు మండల జడ్పిటిసి కొర్ని పాటి బాపిరెడ్డి, గుడ్లూరు మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ, గుడ్లూరు సర్పంచ్ పాలకీర్తి శంకర్ తదితరులుపాల్గొన్నారు.



## ఎస్సై ఉద్యోగం సాధించిన టిఆర్ఆర్ పూర్వ విద్యార్థికి సన్మానం

కందుకూరు,మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీసు శాఖ సబ్ ఇన్స్పెక్టర్ ఫలితాలలో టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ పూర్తిచేసిన పోలినేని పాలానికి చెందిన ఎన్ ఏడుకొండలకు కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి పట్టుదల కృషి ఆశయం ఉండటం కష్టం వచ్చినప్పుడు కృంగిపోకుండా అపజయం కలిగినప్పుడు నిరాశ చెందకుండా మొక్కవోని దీక్షతో కష్టపడి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిన ఏడుకొండలని అభినందించారు. విద్యార్థిని విద్యార్థులకు ఏడుకొండలు స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు అందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఏడుకొండలు మాట్లాడుతూ ఈ విజయం వెనుక మా తల్లి శ్రమ నాకు ఆర్థిక సహాయము అందించిన పెద్దలు ఉన్నారని అనుకున్నంత సులభముగా ఈ ఉద్యోగం రాలేదని కష్టపడితేనే ఫలితము దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల పిడి టి సుబ్బారావు, అధ్యాపకులు మస్తాన్వలి, ఓరుగంటి వెంకటేశ్వరరావు , కాశీరత్నం, ఉష, బాబురావు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

అద్దంకి, మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 11వ రోజుకు చేరింది. శుక్రవారం జరిగిన సమ్మెలో కార్మికులందరూ కలిసి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. తమ సమస్యలు పరిష్కా రమయ్యే వరకు సమ్మె విరమించబోమని యూనియన్ నాయకులు ఆదాం స్పష్టం చేశారు.

## సంక్షేమ పథకాల అమలులో అగ్రభాగాన ఆంధ్ర ప్రదేశ్

అద్దంకి, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు అమలు పరచడంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రభాగాన నిలిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని వైకాపా అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద వైయస్సార్ ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి



ఎంపీడీవో దేవసేనకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనిమిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు 2,750 నుంచి మూడు వేలకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో 98 శాతానికి పైగా నెరవేర్చారని అన్నారు.



అనంతరం పెరిగిన పింఛన్ తో పాటు నూతనంగా మంజూరైన 81 పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెంకా రెడ్డి, ఎంపీపీ అవిశన జ్యోతి, ప్రభాకర్ రెడ్డి, గుజ్జుల జగన్ మోహన్ రెడ్డి, ఆది రెడ్డి, సర్పంచులు, ఎంపిటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 7న జరిగే 10వ తరగతి మోడల్ ఎగ్జామ్‌ను జయప్రదం చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ నెల 7వ తేదీ చీమకుర్తి పట్టణంలోని గౌతమి డిగ్రీ కాలేజిలో ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్.) సహకారంతో ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ తరగతి జిల్లా స్థాయి మోడల్ ఎగ్జామ్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్.ఎఫ్.ఐ. మరియు యు.టి .ఎఫ్, కార్యాలయం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ.జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు షేక్ అక్బర్, కార్యదర్శి చలువాది శ్రీను, ఎస్.ఎఫ్.ఐ.మండల కార్యదర్శి వాసుబాబు, యుటిఎఫ్ మండల నాయకులు వెంకటేశ్వర్లు, అంబటి వీరారెడ్డి, చల్లా శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి సభకు భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు





కందుకూరు,మేజర్‌న్యూస్: రా...కదలిరా పేరుతో తెలుగుదేశం పార్టీ ఈరోజు కనిగిరిలో నిర్వహించిన బహిరంగ సభకు కందుకూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంతో పాటు మిగిలిన ఐదు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. 250 కి పైగా కార్లు, 25 బస్సులు, 300కు పైగా మోటారు సైకిళ్ళు, ఇంకా 50కి పైగా ఆటోలలో పార్టీ శ్రేణులు బహిరంగ సభలో పాల్గొనేందుకు బయలుదేరారు. ముందుగా అందరూ కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని, జై తెలుగుదేశం, ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు కందుకూరు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

## టిడిపి రా కదలిరా బహిరంగసభకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఎన్నికల శంఖారావం పూరించడానికి తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు సారథ్యంలో కనిగిరి వెలుగొండ సాధన గ్రౌండ్ నందు తెలుగుదేశం రా కదలిరా బహిరంగసభకు మండలం నుండి తెలుగుదేశం మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య (వెంకీ) అధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీసంఖ్యలో సుమారు రెండువందల వాహనాల్లో మూడువేల మందికిపైగా టిడిపి శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగుదేశం శ్రేణులు



వాహనాలకు టిడిపి జెండాలు కట్టుకుని పసుపు కండువాలతో ఆనందోత్సాహాలతో జై తెలుగుదేశం అంటూ విక్టరీ చూపిస్తూ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## రా కదలిరాకి కదిలిన తెలుగు తమ్ముళ్లు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొదలు పెట్టినా ఎన్నికల శంఖారావంలో భాగంగా మొదటి గా ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో జరిగిన రా కదలిరా కార్యక్రమానికి తాళ్లూరు మండలం నుండి 100 వాహనాల్లో గోరంట్ల రవికుమార్ అధ్యరంలో తరిలి వెళ్లారు మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు శాగం కొండారెడ్డి వల్లపునేని సుబ్బయ్య, బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్,



సీనియర్ నాయకులు పాశం సూరిబాబు, రాచకొండ వెంకట్రావు, నరసింహా రెడ్డి, మెడగం వెంకటేశ్వర రెడ్డీ, కే.రామ లక్ష్మయ్య, దర్శి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రవినుతల పరిశుద్ద రావు, యువ నాయకులు దాని సురేశ్, గిరిబాబు, జాస్తి శ్రీను, బద్దుల శ్రీను, కిశోర్, తిరుపతి రెడ్డీ, మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి. టిడిపి కార్యకర్తల తరలి వెళ్లారు.

## రా కదలిరాకి భారీగా తరలి వెళ్లిన ప్రజలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు కనిగిరిలో శుక్రవారం తలపెట్టిన కదలిరా సమర శంఖారావం బహిరంగ సభకు వెలిగండ్ల మండలం నుంచి అన్ని గ్రామాల్లో సుమారు



8వేల మంది భారీగా తరలి వెళ్లారు. మండలంలోని రామ గోపాలపురం, వైఎస్ఆర్సిపి గ్రామ సర్పంచ్ బొబ్బ రమణారెడ్డి, వెలిగండ్ల వైఎస్ఆర్సిపి నాయకులు మల్లెపోయిన మీరా కుమారి, మరపుగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శీను, మరికొందరు తమ అనుచరులతో సుమారు 50 కుటుంబాల వారు చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ చేరి కండువాలు కప్పుకున్నారు. కనీవిని రీతిలో వెలిగల మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు. రాబో ఎన్నికల్లో తెలుగుదేశం అఖండ విజయం సాధిస్తాదని ప్రజలు అనుకుంటున్నారు. ప్రధానంగా వెలిగండ్ల మండలంలో నుంచి బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు అధిక సంఖ్యలో భారీగా తరలిపోయారు. మండలంలోని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ తెలుగుదేశం నాయకులు సుబ్బారెడ్డి, శ్యామల కాశిరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## ఆరోగ్య సురక్ష పేదవాడికి వరం

### - గుడిపాటిపల్లి సర్పంచ్ రిబ్కా వెంకట రత్నం

### - జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ప్రారంభం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు గొప్ప వరమని వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కావెంకతరత్నం అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష గుడివాడపల్లి



గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తిని అన్నారు. వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం మాట్లాడుతూ నిరంతరం పేదవాడి పక్షాన ఆలోచించే ఏకైక వ్యక్తి మన రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వారి ఆలోచన ఎప్పుడూ పేదవాడికి మంచి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెలిగండ్ల సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నాగేశ్వరరావు, డాక్టర్ మౌనిక, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 25వ రోజు అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు 25వ రోజు శుక్రవారం రిలే నిరాహార దీక్షలకు కూర్చోవడం జరిగినది. ఈ రిలేలో ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎక్కంటి రాధమ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చర్చిలనీ కాలయాపన చేసి ఇబ్బంది పెడుతున్నారని, ఐదో తారీకు జాయిన్ కాకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించటం మంచి పద్ధతి కాదని 20 సంవత్సరాల నుంచి చేస్తూ సర్వీసులో ఉన్న వారిని బెదిరించటం ఇది సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా ప్రభుత్వము దిగివచ్చి మా సమస్యలను పరిష్కరిస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సుధారాణి ,పద్మావతి, ఆదిలక్ష్మి, రూతు, సౌజన్య, దమ్ము పద్మావతి ,లలితమ్మ, ఝాన్సీ, సరస్వతి, స్వప్న, నారాయణమ్మ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ వెంకటేశ్వరరావు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: నేటి సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను జరుగుమల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిజాలు నిర్భంధంగా రాసి దినపత్రిక సూర్య దినపత్రిక అని మరోసారి గుర్తించారు. అయితే పత్రికలు అంటే తనకు చదవడం చాలా ఇష్టమని ఎక్కడో జరిగినవి పత్రిక ద్వారా ప్రచురించడం గొప్ప విశేషం అన్నారు. అందులో భాగంగా సూర్య దినపత్రిక ఉన్నది ఉన్నట్టుగా రాసే పత్రిక అని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ పత్రిక రాబోయే రోజుల్లో మంచి సర్క్యులేషన్లో పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డయోకశి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్, జరుగుమల్లి సూర్య దినపత్రిక రిపోర్టర్ షేక్ ఖాదర్ బాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## నర్సింగోలు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్షణ కార్యక్రమం మండల పరిధిలోని నర్సింగ్ హెూల్ గ్రామంలో ఎంపీడీవో కే.జలజాస్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, రక్త పరీక్షలు



గుండెకు సంబంధించి వైద్య పరీక్షలు ప్రముఖ వైద్యులచే ఇక్కడ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. సుమారు 400 మంది ఈ ఇక్కడికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకుని వెళ్ళినట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పి.భవాని, సర్పంచ్ ఇక్కయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుంచాల బ్రహ్మయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ ఒంగోలులో కరోనా కలకలం

## ఒంగోలు జీజీహెచ్‌లో కోవిడ్ పరీక్షలు

## ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో ఇద్దరికి పాజిటీవ్‌గా నిర్ధారణ

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అలెర్ట్, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచన**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మళ్లీ ఒంగోలులో కరోనా కలకలం రేపుతోంది. గత కరోనా కాలాన్ని మరువముందే మళ్లీ ఒంగోలులో కరోనా జడలు విప్పితోంది. శుక్రవారం ఒంగోలు జీజీహెచ్‌లో నిర్వహించిన కోవిడ్ పరీక్షల్లో ఇద్దరికి కరోనా పాజిటీవ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో జిల్లా వైద్య యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో చేసిన ఆర్టీపిసీఆర్ పరీక్షల్లో ఇద్దరికీ కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయినట్టు జిజిహెచ్ సూపరిండెంట్ డా. భగవాన్‌నాయక్, ఆర్ఎంవో డా బి. తిరుమల రావు తెలిపారు. ఒంగోలు పట్టణం దేవుడు చెరువుకు చెందిన యువకుడు (ఏపి ఫైబర్ నెట్‌లో హెల్పర్) మద్దిపాడుకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్‌కు 4వ తేదీ చేసిన పరీక్ష చేయగా 5వ తేదీ వచ్చిన టెస్టుల్లో కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని, ఈ మేరకు వీరికి సమాచారం అందించి తగు జాగ్రత్తలు వైద్యుల సలహా మేరకు తీసుకోవాలనే సుచించమన్నారు. దేవుడు చెరువుకు చెందిన యువకుడు ప్రస్తుతం చిలకలూరిపేట ( పసుమర్తి) లో తన బంధువుల ఇంటి వద్ద వున్నారని, సాఫ్టువేర్ ఇంజనీర్ మద్దిపాడులో తన ఇంటిలో ఇసొలేషన్ వున్నారని తెలిపారు. సంబంధిత సమాచారం, జిల్లా వైద్య అధికారి వారికి, స్థానిక వైద్య అధికారులకు తెలియచేశామని తెలిపారు. ఈ రెండు నమూనాలను జీనోమ్ లాబ్‌కి పంపుతానని తెలిపారు.



## గుడాట్రస్టు బోరుకు శంఖుస్థాపన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో తూర్పు గంగవరం గ్రామనికి చెందిన గుడా ట్రస్టు సభ్యులు గూడ చిన్న బ్రహ్మారెడ్డి కుమారులు ప్రసాద్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి సొంత నిధులతో బోరు వేయించారు. ప్రసాద్‌రెడ్డి, తూర్పు గంగవరం ఉప సర్పంచ్ యత్తపు కాశిరెడ్డి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.





# అర్హులందరికి పథకాలు అందాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి**

**లబ్దిదారులకు నగదు బ్యాంకు చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఆగష్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హత ఉన్నప్పటికీ ఏ కారణం చేతనైనా లబ్ధిపొందలేకపోయిన అర్హుల ఖాతాలలో నగదు జమ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి అనుబంధంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆయన బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు బైయాన్యువల్ మంజూరు పథకంలో భాగంగా గత ఆరు నెలలల్లో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలలో అర్హత ఉన్నా లబ్ధిపొందని వారికి ప్రధానంగా ఎనిమిది పథకాలకు సంబంధించి ఈకార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. ఇందులో ఈ.బి.సి. నేస్తం, జగనన్న అమ్మ ఒడి, వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం, వై.ఎస్.ఆర్. కాపు నేస్తం, వై.ఎస్.ఆర్. వాహన మిత్ర, జగనన్న చేదోడు, వై.ఎస్.ఆర్.కళ్యాణ మస్తు, షాదీ తోఫా, వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లాలో ఈ పథకాల క్రింద 3,173 మంది లబ్ధిదారులకు రూ.4,73,86,325లను అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు మెరుగైన జీవనోపాధి కోసం ఈడబ్బులను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కాగా తమకు ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమాం, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, మర్కాపురం డి.ఎల్.డి.ఓ. సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క చాన్స్ అంటూ ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డి

రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాను అంటూ ఒక్క చాన్స్ అని రాష్ట్రంలో అధికారం చేపట్టి ప్రజల ఆగ్రహానికి గురైయ్యారని శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి విధ్వంసం సృష్టించారని విమర్శించారు. పరదాల మాటున ప్రజల్లోకి వెళుతున్న ముఖ్యమంత్రిని నేడు ప్రజలే తరిమి కొట్టే పరిస్థితులు వచ్చాయన్నారు.రాష్ట్రంలో దోపిడీకి తెరలేపి దాచుకోవడం, దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం 730 హామీలను ఇచ్చి 15 శాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజాకర్షక పాలన అందిస్తానని మాయ మాటలు చెప్పి పదవిలోనికి వచ్చి రాష్ట్రాన్ని దోపిడీ చేశారని మండిపడ్డారు. ప్రజలక ఆర్థిక స్థిరత్వం కల్పించ కుండ, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోలేదన్నారు. సంక్షేమపాలన పేరుతో విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల పేర్లను మార్చి వాటికి అనేక అడ్డంకులను చూపించి అర్హులకు పథకాలు అందకుండా చేసిన ఘనత



జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. బీసీలకు రాజకీయ సముచితస్థానం కల్పించింది టీడీపి అన్నారు. గతంలో 34శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 24శాతానికి కుదించి సుమారు16000 రాజకీయ పదవులకు బీసీలను దూరం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. తెలుగుదేశం పాలనలో 150 పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 56కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఒక్కరికి లబ్ధి చేకూర్చలేదని విమర్శించారు. ఉద్యమాల పేరుతో ప్రజలను మోసాగించి వ్యక్తి గత లబ్ధి పొందిందన నాయకులు బిసిల హక్కులను గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆగ్రహావేశాలతో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డెక్కారని, అంగన్వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సర్వ శిక్ష అభియాన్ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ హామీలను అమలు చేయాలని ఆందోళన చేపట్టటం ప్రభుత్వ చేతగాని పాలనా తీరుకు నిదర్శనం అన్నారు. అంగన్వాడీలకు న్యాయమైన హామీలను అమలు చేయకుండా బెదిరించాలని చూడటం అవివేకం అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2018 జూలైలోనే అంగన్వాడీలకు 10,500 వేతనం ఇచ్చారని గుర్తు చేశారు. గత తెలుగుదేశం పాలకులు ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు ప్రజాకర్షణ పాలన అందించారని చెప్పారు. సంక్షేమం ప్రజాకర్షక పాలన అభివృద్ధిని అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందన్నారు. టిడిపికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం మోసపూరిత మాయమాటలను నమ్మలేక ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలోకి రాష్ట్రవ్యాప్తంగ వలసలు రావటం శుభసూచకం అన్నారు. పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ ఆహ్వానం పలుకుతుందని తెలిపారు. తాము అధికారంలో ఉన్న 2014-19 సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. పార్టీలోకి వచ్చే వారికి సమిష్టి స్థానం ఉంటుందన్నారు. అందరి సహకారంతో మరోసారి తీర ప్రాంతంను అభివృద్ధి పథంలో పరుగు పెట్టిస్తామని అన్నారు.

# సూపరిండెంట్ పయ్యావులను తొలగించండి

## రీజనల్ డైరెక్టర్‌ను కలిసిన సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ శుక్రవారం గుంటూరు రీజనల్ డైరెక్టర్ శోభారాణిని కలిశారు. అవినీతి కేసులో ఉన్న పయ్యావుల శ్రీనివాసరావును నాన్ ఫోకల్ పోస్టులో నియమించాల్సి ఉంది. అయితే డిఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి తన కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బందికి పనులు చేయటం రాదని, కనీసం ఫైళ్లు కూడా రాయలేరనే సాకు చూపి పయ్యావుల శ్రీనివాసరావును ఫోకల్ పోస్టులో (డిఎంహెచ్‌ఓ కార్యాలయ సూపర్నెంట్) నియమించారు. సుజన్ మాదిగ జిల్లా మంత్రులకు, జిల్లా ఇన్చార్జి మంత్రులకు ఫిర్యాదు చేశారు. రీజనల్ డైరెక్టర్కు ఫిర్యాదు చేశారు. సుజన్ ఫిర్యాదు మేరకు పయ్యావుల శ్రీనివాసరావును తక్షణమే రిలీవ్ చేయాలని పూర్వపు గుంటూరు రీజనల్ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, డిఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి రీజనల్ డైరెక్టర్ ఆదేశాలను అమలు చేయలేదు. దీంతో సుజన్ మాదిగ శుక్రవారం నూతన రీజినల్ డైరెక్టర్ శోభారాణిని కలిసి డిఎంహెచ్‌ఓపై ఫిర్యాదు చేశారు. పయ్యావుల శ్రీనివాసరావును కొనసాగించడం అంటే, డిఎంహెచ్‌ఓ కార్యాలయ సిబ్బంది సామర్థ్యాన్ని అవమానించటమేనని సుజన్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన రీజినల్ డైరెక్టర్ శోభారాణి, పయ్యావుల శ్రీనివాసరావును తక్షణమే రిలీవ్ చేయాలని డిఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మిని ఆదేశించారు. రీజనల్ డైరెక్టర్ శోభారాణిని కలిసిన వారిలో, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు, ఎంఎస్పీఎస్ నాయకులు గంగవరపు శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఒంగోలు డిఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన గుంటూరు రేంజ్ ఐజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు డిఎస్పీ కార్యాలయాన్ని గుంటూరు రేంజ్ ఐజీ జీ. పాలరాజు తనిఖీ చేశారు. కేసులకు సంబంధించిన ఫైళ్లు పరశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. పోలీసు స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసులు వివరాలు, రౌడీ షీటర్లపై నిఘా, బైండవర్ వంటి కేసులకు సంబంధించి పరిశీలించి పలు ఆదేశాలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసు బదిలీలు వంటి అంశాలను, తదితర కేసులకు సంబంధించి సూచినట్లు తెలియజేశారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ మలిక గర్గ్, ఒంగోలు డిఎస్పీ నారాయణరెడ్డి, సిఐలు, ఎస్ఐలు, పోలీసులు ఉన్నారు.




# మాధవరంలో వైఎస్ఆర్ కంటి వెలుగు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాధవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కంటి వెలుగు పరీక్ష కార్యక్రమం చేపట్టారు. మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కేవై కీర్తి ప్రారంభించారు. మొత్తం 250 మందికీ కంటి వెలుగు పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి అల్లం వేంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.











తెలుగుజాతి స్వర్ణయుగం కోసం రా కదలి రా.. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అందరూ కదిలిరావాలి. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కోసం రా.. కదిలిరా.. మార్కాపురం జిల్లా కోసం రా.. కదలి రా.. మీ పిల్లల ఉద్యోగాల కోసం రా.. కదలి రా.. రైతన్నల బాగు కోసం రా.. కదలి రా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల భవిష్యత్తు కోసం రా.. కదలి రా.. ఆడబిడ్డల రక్షణ కోసం రా.. కదలి రా.. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం రా.. కదలి రా.. అంటూ చంద్రబాబు నాయుడు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలందర్నీ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జగన్ రాజకీయాలకు అనర్హుడని ప్రజలంతా ఒక్కటై తిరుగులేని మెజార్టీతో టీడీపీ జనసేనను గెలిపించాలని చంద్రబాబు నాయుడు కోరారు.

## సైకో నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు

# ప్రజలంతా ఏకమవ్వాలి



- తెలుగుజాతి స్వర్ణయుగం కోసం రా కదలిరా..
- జగన్ చేసిన తప్పులకు ఎమ్మెల్యేలను బలిపశువుల్ని చేస్తున్నాడు
- సూపర్ సిక్స్ ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకువస్తా
- మార్కాపురం జిల్లా, వెలిగొండ పూర్తి కావాలన్నా తెదేపా రావాలి
- కనిగిరి రా కదిలిరా సభలో నారా చంద్రబాబు నాయుడు



## పేదల కోసమే సూపర్ సిక్స్

టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తాం, ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం కింద రూ. 15 వేలిస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. నిత్యవసర ధరలు తగ్గిస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పిస్తాం. రైతులకు అన్నధాత పథకం కింద ఏడాదికి రూ. 20 వేలిస్తాం. మైక్రో ఇరిగేషన్ తెస్తాం, రైతులను అన్ని విధాల ఆదుకుంటాం. యువత ఈ 100 రోజులు కష్టపడాలి. సైకిలెక్కి టీడీపీ జెండా పెట్టుకోండి, మీకు దారి చూపిస్తాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. డీఎస్సీ ఇస్తాం, ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాం, ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. సురక్షిత మంచినీరు అందిస్తాం. జగన్‌రెడ్డి వెలుగొండ కాంట్రాక్టర్లను మార్చాడు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. వెలుగొండ పనులను నేనే ప్రారంభించా, మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే వెలుగొండ పూర్తి చేస్తాం. టీడీపీకి బీసీలు వెన్నెముక.. వారి రుణం తీర్చుకుంటా. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రోత్సహిస్తాం. మైనార్టీలకు రంజాన్ తోఫా కూడా ఇవ్వలేదు. ఎస్సీలకు 30 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ఎస్సీ యువకుడిని చంపి డోర్ డెలివరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీని జైలు నుంచే ఊరేగింపుగా తీసుకెళ్తారా? ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఆదుకునే బాధ్యత నాది. వైసీపీ పాలనలో సర్పంచులకు వాలంటీర్ కి ఉండే గౌరవం కూడా లేదు. నిధులు, విధులు లేవు. స్థానిక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమర్థంగా ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది. నిధులు లేక సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. సర్పంచ్ లకు గౌరవం పెంచే బాధ్యత టీడీపీదే.

కనిగిరి, మేజర్‌న్యూస్: సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని.. టీడీపీ పిలుపునిచ్చిన రా.. కదలిరా కార్యక్రమంలో భాగస్వాముల వ్వాలని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా కనిగిరిలో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రసగించారు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలు నరకం అనుభవించారు. ఈ నూతన సంవత్సరంలో సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపి మనకు మంచి రోజులు రావాలని సంకల్పం చేద్దాం. నాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అంటే అది ప్రభంజనం అయింది. ప్రజలే సారధ్యం వహించి తెలుగుదేశాన్ని గెలిపించారు. నేడు సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి రా కదలిరా అని పిలుపునిస్తున్నా... ఇది మనందరి సమిష్టి బాధ్యత. ప్రపంచంలో తెలుగు జాతి నెం.1 కావాలి, అందుకు తగ్గ సత్తా తెలివితేటలు మనదగ్గర ఉన్నాయి. కానీ నేడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు, చైతన్యం ఉన్న తెలుగు జాతి భయపడే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వాన్ని సాగనంపి తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలి.

### పౌరుషాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా

పౌరుషాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా, ఈ జిల్లా నుంచే నేడు రా కదలి రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టా. బ్రిటిష్ వారి తూటాలకు ఎదురొడ్డిన ప్రకాశం పంతులు జన్మించిన గడ్డపై పుట్టిన మీరు ఈ సైకో అక్రమ కేసులకు మీరు భయపడతారా? ఒంగోలు గిత్తకు ప్రపంచ ప్రఖ్యాతి ఉంది. 21 సంవత్సరాల క్రితమే ఒంగోలు గిత్తను ప్రమోట్ చేసిన పార్టీ తెలుగుదేశం. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గెలాక్సీ గ్రానైట్ ఇక్కడే ఉంది. నేడు జగన్ రెడ్డి పులివెందుల నుంచి వచ్చి గ్రానైట్‌ను దోచుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్న వారు పేదలుగా ఉన్నారు, రాష్ట్రం వదలి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిన వారు ఆర్థికంగా బలపడ్డారు. దీనికి కారణం ఈ చేతకాని వైసీపీ పాలన. భవిష్యత్‌లో కనిగిరి దశ, దిశ మార్చే బాధ్యత టీడీపీ తీసుకుటుంది.

### వైసీపీ పాలనలో ప్రజలు జీవన ప్రమాణాలు పెరిగాయా?

అయిదేళ్ల వైసీపీ పాలనలో ఎవరికైనా న్యాయం జరిగిందా? మీ జీవన ప్రమాణాలు పెరిగాయా? జగన్ రెడ్డి బటన్ నొక్కుడు అంటూ ఒక చేత్తో రూ. 10 ఇచ్చి మరో చేత్తో రూ. 100 దోచుకుంటున్నారు. నేను 25 ఏళ్ల కంటే ముందు ఐటిని ప్రమోట్ చేశా, హైదరాబాద్ కేంద్రంగా తెలుగు వారికి ఒక రాజధానిని అభివృద్ధి చేశాం. ఐటి అభివృద్ధితో మన తెలుగువారులో ఇతర రాష్ట్రాలు, దేశాల్లో స్థిరపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. ఆ సంపదతో ప్రజలకు సంక్షేమం అందించాలి. కానీ ఈ ప్రభుత్వానికి సంపద సృష్టించడం, ఉద్యోగాలివ్వటం తెలీదు. 5 ఏళ్లలో ఒక్క సారైనా జాబ్ క్యాలెండర్ వచ్చిందా, డీఎస్సీ ఇచ్చారా, పెట్టుబడులు, పరిశ్రమలు తెచ్చారా? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? నిరుద్యోగులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏపీనే, జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలి.





2029 నాటికి ఏపీ దేశంలో నెం.1 కావాలని ప్రణాళిక రూపొందించాం. అమరావతి, పోలవరం నిర్మాణంతో పాటు రూ. 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చా, మనకు సముద్ర తీర ప్రాంతం ఉంది, ఇక్కడ పరిశ్రమలు పెడితే యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి.

### జగన్‌రెడ్డి పాలనలో అందరూ బాధితులే

ఎన్నికల ముందు ముద్దులు పెట్టిన జగన్ రెడ్డి నేడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. గ్రామ పెద్ద చెడు వ్యక్తి అయితే ఆ గ్రామం నాశనమవుతుంది. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి సైకో అయితే రాష్ట్రం ఏమవుతుందో ఇప్పుడు అదే జరుగుతోంది. జగన్ రెడ్డి పాలనలో అందరూ బాధితులే. భర్త కళ్లదుటే మహిళలకు రక్షణ లేదు. మొన్న విశాఖలో ఒక యువతిని 11 మంది అత్యాచారం చేశారు. అంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో చూడండి. టీడీపీ హయాంలో యువతకు ఉద్యోగాలిస్తే నేడు జగన్ గంజాయి ఇస్తున్నాడు. నాడు ఐటి ఉద్యోగాలిస్తే జగన్ రెడ్డి రూ. 5 వేల వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చారు. వైసీపీ పాలనలో నిత్యసర ధరలన్నీ పెరిగాయి, సామాన్యుడు బ్రతికే పరిస్థితిలేదు. దేశంలోకెల్లా పెట్రోల్, డీజిల్‌పై పన్నులు ఏపీలోనే ఎక్కువ. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదు. కానీ నేడు 9 సార్లు పెంచారు. అన్నింటిపై పన్నులు వేస్తున్నారు. నేను చెత్త నుంచి సంపద సృష్టిస్తే నేడు ఈ చెత్త ముఖ్యమంత్రి చెత్తపై పన్ను వేశాడు. రాష్ట్రంలోని ప్రజలందరి ఆదాయం ఎంత ఉందో అంత అప్పు రాష్ట్రంపై ఉంది. ఈ అప్పంతా మనమే కట్టాలి. వైసీపీ పాలనలో రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ రివర్స్ అయిపోయాయి. నిరుద్యోగం తాండవిస్తోంది, రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కి నెట్టారు. టీడీపీ జనసేన ప్రభుత్వం వస్తే ఎలా చేస్తారని కొంతమంది నన్ను అడుగుతున్నారు. నాకున్న అనుభవంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా.



### ఎమ్మెల్యేలను బలి పశువుల్ని చేస్తున్నాడు?

5 ఏళ్లు చేసిన పాపాలు జగన్‌ని వెంటాడుతున్నాయి. సర్వేలతో ఓటమి భయం పట్టుకుంది, అందుకే ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్త పక్కింట్లో వేస్తారా? కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నింటిలో దోపిడికి పాల్పడుతున్నాడు. ఆయన్ని ఎందుకు మార్చలేదు? యర్రగొండపాలెంలో మంత్రి బట్టలిప్పి తిరిగాడు, ఆయన్ని కొండపికి మార్చారు. యర్రగొండపాలెం చెత్త తీసుకెళ్లి కొండపిలో వేస్తే బంగారం అవుతుందా? మార్కాపురం ఎమ్మెల్యే నయీం, వాళ్ల తమ్ముడు చోటా నయీం అని అక్కడి ప్రజలే అంటున్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే పోటీచేయలేనని పారిపోయాడు. సంతనూతలపాడు ఎమ్మెల్యేకు ప్రతి పనిలో వాటాలే ఆయనకు సీటు లేదు, రాష్ట్రం, జిల్లా అంతా నాదే అన్న బాలినేని అడ్రస్ గల్లంతైంది. ఇది రాజకీయమా? జగన్ తాను చేసిన తప్పులకు తన ఎమ్మెల్యేలను బలిపశువుల్ని చేశాడు.

### గౌరవ సభలోనే అడుగుపెడతా...

వైసీపీలో ప్రజా సేవ చూసి కాదు నన్ను, పవన్‌ని, లోకేశ్‌ని తిట్టిన వాళ్లకే ఎంపీ, ఎమ్మెల్యే సీట్లిస్తారంట. నన్ను మా ఆవిడను అసెంబ్లీ సాక్షిగా బూతులు తిడితే పెద్ద నాయకులు అవుతారా? 23 క్లైమోర్ బాంబులకే నేను భయపడలా? కానీ నా భార్యను అసెంబ్లీలో తిట్టినపుడు జీవితంలో మొదటిసారి బాధపడ్డా. ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. మళ్లీ గౌరవ సభ చేశాకే సభలో అడుగు పెడతానని శపథం చేశా. నా శపథం నెరవేర్చుతారా? నేను అధికారం కోసం రాలేదు. తెలుగు జాతిని నెం. 1 చేయాలన్నదే నా తపన. నాడు ఐటిని అభివృద్ధి చేయటం వల్లే నేడు తెలంగాణకు దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వస్తోంది. త్వరలో తెలుగు జాతి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తయారవుతుంది.

### రాతి యుగం పోవాలి

చిన్న పొరపాటు చేసి ఐదేళ్లు నరకం అనుభవించాం. కొత్త ఏడాదిలో అందరి జీవితాల్లో వెలుగులు రావాలి. కొత్త ఏడాది స్వర్ణ యుగం రావాలంటే రాతి యుగం పోవాలి. సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి. పాతికేళ్ల క్రితం నా ఆలోచన వల్ల తెలుగు యువత బాగుపడ్డారు. తెలుగు యువతకు అండగా నిలబడతాం. మీరు ఒక అడుగు ముందుకేస్తే నేడు వంద అడుగులు ముందుకేస్తా. వివేకానందరెడ్డిని హత్య చేసి మొదట గుండెపోటు, రక్తపు వాంతులు అన్నారు. నాపై అభాండాలు వేసి కోడికత్తి డ్రామా ఆడి అధికారంలోకి వచ్చారు. నాడ సీబీఐ కావాలన్నారు, అధికారంలోకి వచ్చాక సీబీఐ వద్దన్నారు. కోడికత్తి శ్రీను చేయని పాపానికి 5 ఏళ్ల నుంచి జైల్లో మగ్గుతున్నాడు. సొంత చెల్లెలు సునీతపై కేసులు పెట్టారు. సొంత చెల్లెలు వేరే పార్టీలో చేరితే మనల్ని తిడుతున్నారు. నేరాలు, ఘోరాలు చేసి వాటిని ఎదుటివారిపైకి నెడుతున్నారు. టీవీ పేపర్ ఉందని అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ముందు అమరావతే రాజధాని అన్నారు. ఎన్నికల తర్వాత మూడు రాజధానులు అన్నారు. సూపర్ సిక్స్ ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకువస్తా. సంపదను ఎలా పెంచుకోవాలో ప్రజలకు నేర్పిస్తా. సమర్థ నాయకత్వం కోసమే ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరణ. నా నియోజకవర్గంలో కూడా నాపై అభిప్రాయం తీసుకుంటున్నా.

### ప్రకాశం జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

టీడీపీ హయాంలో కనిగిరికి ట్రిపుల్‌ఐటీ తెస్తే జగన్ ఒంగోలుకి తీసుకెళ్లి ప్రవేట్ భవనంలో పెట్టారు. త్రిపుల్ ఐటీని మళ్లీ కనిగిరికే తీసుకువస్తాం. నాడు నేషనల్ ఇండస్ట్రీస్ మ్యానుపాక్చరింగ్ జోన్ పెట్టాం. అది వచ్చి ఉంటే ఇక్కడి పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేవి. దాన్ని తీసుకొచ్చే బాధ్యత మాది. ఐదేళ్లలో రామాయపట్నం పోర్టును పూర్తి చేయలేకపోయారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పూర్తి చేస్తాం. ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య లేకుండా చూస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇస్తాం. ఇది మెదటి దశలో పూర్తి చేస్తా. గుండ్లకమ్మ, కొరిశపాడు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు తీసుకెళ్లి గోదావరి నీరు ఇస్తాం. నాగార్జున సాగర్ కుడికాలువకు గోదావరి నీళ్లు తెచ్చి నీటి ఎద్దటి లేకుండా చేస్తాం. మార్కాపురం జిల్లా కావాలనే మీ కోరిక తీరుస్తాం. కందుకూరు ను ఒంగోలు జిల్లాలో కలుపుతా. ఒంగోలు, మార్కాపురం, కనిగిరిలో టిడ్కో ఇళ్లు పూర్తి చేయలేదు. టిడ్కో ఇళ్లు ప్రజల సంపద.. మీకు అప్పగించే బాధ్యత మాది. ప్రకాశం జిల్లాకు ఆక్వా, గ్రానైట్, ఫార్మా పరిశ్రమలు తెస్తాం. ప్రకాశం జిల్లా యువతకు స్థానికంగానే ఉపాధి కల్పిస్తాం. ప్రభుత్వం తెచ్చిన భూరక్ష చట్టం చాలా ప్రమాదకరమైంది. అది వస్తే మీ భూమి మీపేరు మీద ఉండదు. భూరక్ష చట్టం రద్దు చేస్తాం. ప్రకాశం జిల్లాలో జరిగిన భూకుంభకోణాలపై సిట్ దర్యాప్తు వేస్తాం. ఆ భూములన్నీ తిరిగి ప్రజలకు అప్పగిస్తాం. ఒంగోలు టౌన్ లో అమృత్ పథకం కింద రెండు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నిర్మాణం ప్రారంభించి 80 శాతం పనులు పూర్తి చేశాం, మిగిలిన పనులు కూడా పూర్తి చేయలేకపోయారు. ఆ పనులు మేమే పూర్తి చేస్తాం.

